TGTEL/25/A0977

# తొవ్వ

స్వాగతం

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 81 | మంగళవారం 18-11-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 5 | వెల : 5 రూ/.

## మెట్రో రైలు విస్తరణకు సహకరించండి

### కేంద్ర మంత్రిని కోరిన రాంచందర్ రావు

**హైదరాబాద్, నవంబరు 17:**
హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణకు సహకరించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు కేంద్ర గృహనిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఎంఎల్.ఖట్టర్‌ను కోరారు. సోమవారం హైదరాబాద్ పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రిని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, పార్టీ నేతలతో కలిసి రాంచందర్ రావు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ పరిధిలో డంపింగ్ యార్డుల ఆధునికీకరణ, మౌలిక సదుపాయాల కల్పన, పెరుగుతున్న నగర అవసరాలకు అనుగుణంగా పట్టణ ప్రణాళిక వంటి అంశాలను కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నగరాభివృద్ధి కార్యక్రమాలకు సహకారం కొనసాగించాలని రాంచందర్ రావు విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎంఎల్.ఖట్టర్ హామీ ఇచ్చారు.

## ప్రీ స్కూల్ పిల్లలకు పాల పంపిణీ

### ములుగులో పైలట్ ప్రాజెక్టు ప్రారంభించిన మంత్రి సీతక్క

**హైదరాబాద్/ ములుగు టౌన్, నవంబరు 17:** రాష్ట్రంలో పౌష్టికాహార లోపం నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. అంగన్‌వాడీ కేంద్రాల్లో 3-6 ఏళ్ల మధ్య వయస్సు గల చిన్నారులకు ఏడాదిలో 200 రోజుల పాటు రోజూ 100 మి.లీ 'విజయా డెయిరీ' పాలు పంపిణీ చేయడానికి స్త్రీ, శిశు సంక్షేమశాఖ డైరెక్టర్ శ్రుతి ఓజా ఆదేశాలు జారీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలకు లీటర్ 'విజయా డెయిరీ డబుల్ టోన్డ్ యూహెచ్‌టీ టెట్రా' ప్యాకెట్లను పంపిణీ చేస్తారు. ఆ పాలను వేడి చేసి పంచదార/బెల్లం కలిపి గోరు వెచ్చగా పిల్లలకు అందించాల్సి ఉంటుంది. ములుగు జిల్లా కేంద్రంలో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్న ఈ పథకంపై క్షేత్రస్థాయి ఉద్యోగులు, పిల్లల తల్లి దండ్రుల నుంచి ఫీడ్ బ్యాక్ సేకరించాలని శ్రుతి ఓఝా ఆదేశించారు. కాగా, అంగన్ వాడీ టీచర్లకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని మంత్రి సీతక్క చెప్పారు. ములుగులోని కృష్ణ కాలనీ ప్రీ-స్కూల్ పిల్లలకు పాల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం ఆమె ప్రారంభిస్తూ..అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి పలు నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలకొచ్చే చిన్నారులను సొంత పిల్లల్లా చూసుకోవాలని టీచర్లకు హితవు చెప్పారు.




# తొలుత పంచాయతీలకు ఎన్నికలు..

- బీసీలకు పార్టీ పరంగా 42 శాతం సీట్లు
- డిసెంబరులోనే ఎన్నికలు పూర్తి చేసే యోచన
- సుప్రీం సూచనలు, హైకోర్టు తీర్పు, 3 వేల కోట్లు మురిగిపోయే ప్రమాదం.. వీటి వల్లే నిర్ణయం
- కోర్టుల నుంచి స్పష్టత వచ్చాకే ప్రాదేశిక ఎన్నికలు
- పాఠ్యపుస్తకాల్లో 'జయజయహే తెలంగాణ'
- అందెశ్రీ కుమారుడికి అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టు
- గిగ్ వర్కర్ల సంక్షేమం, భద్రత బిల్లుకు ఆమోదం
- 8, 9న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'
- క్యాబినెట్ భేటీలో నిర్ణయాలు.. సుదీర్ఘంగా భేటీ
- ఇద్దరి కన్నా ఎక్కువ సంతానం ఉన్నా పోటీకి అర్హులే.. గెజిట్ నోటిఫికేషన్ విడుదల

**హైదరాబాద్, నవంబరు 17:**
సుదీర్ఘకాలంగా సందిగ్ధంగా మారిన స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభుత్వం పూర్తి స్పష్టతనిచ్చింది. ఈ ఎన్నికల ప్రక్రియను త్వరగా చేపట్టాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. అయితే గతంలో నిర్ణయించినట్లు ముందుగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు కాకుండా.. గ్రామ పంచాయతీ ఎన్నికలను తొలుత నిర్వహించాలని తీర్మానించింది. రాష్ట్రంలోని స్థానిక సంస్థలకు రూ.3 వేల కోట్ల వరకు 15వ ఆర్థిక సంఘం నిధులు రావాల్సి ఉంది. వచ్చే ఏడాది మార్చిలోపు ఈ నిధులు మురిగిపోయే పరిస్థితి నెలకొంది. అందుకే అప్పటిలోగానే పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించి, పాలక వర్గాలను ఏర్పాటు చేయడం ద్వారా ఆ నిధులను రాబట్టాలని నిర్ణయించింది. ఈ దృష్ట్యా పంచాయతీ ఎన్నికలను డిసెంబరు లోపే నిర్వహించాలన్న నిర్ణయానికి వచ్చింది. సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. సాయంత్రం 4 గంటలకు ప్రారంభమైన సమావేశం 5 గంటలకు పైగా సుదీర్ఘంగా కొనసాగింది. ఈ సందర్భంగా పలు కీలక అంశాలకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, అంతకుముందు మంత్రి వివేక్ వెంకటస్వామి మీడియాకు వెల్లడించారు. రాష్ట్రంలో అన్ని వర్గాల రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదన్న సుప్రీంకోర్టు ఆదేశాలు, రిజర్వేషన్లపై హైకోర్టు నుంచి వచ్చిన ప్రభుత్వ వ్యతిరేక తీర్పు నేపథ్యంలో బీసీలకు పార్టీ పరంగా 42 శాతం సీట్లు కేటాయించాలని మంత్రివర్గం నిర్ణయించిందని మంత్రి పొంగులేటి తెలిపారు. గ్రామాల్లో పాలన వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమవుతున్న నేపథ్యంలో వీలైనంత తొందరగా పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయం తీసుకుందన్నారు.

మిగతా 4లో...

## ఎవరిపై ఆరోపణలు వస్తే..

# వారే వివరణ ఇవ్వాలి

- వందిమాగధులతో తిట్టిస్తానంటే కుదరదు
- హరీశ్‌నుద్దేశించి మరోసారి కవిత వ్యాఖ్యలు
- ఖమ్మం జిల్లాలో తెలంగాణ జాగృతి జనం బాట



**ఖమ్మం, నవంబరు 17**
తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మరోసారి బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావును ఉద్దేశించి విమర్శలు చేశారు. ప్రజాస్వామ్యంలో ఎవరిపై ఆరోపణలు వస్తే వారే వివరణ ఇవ్వాలి తప్ప.. వందిమాగధులు మాట్లాడితే కుదరదని అన్నారు. తన విషయంలోనూ ఇదే వర్తిస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణ జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా కవిత సోమవారం ఖమ్మం జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. హరీశ్‌రావుపై విమర్శలు చేయవద్దన్న సంగారెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ వ్యాఖ్యలపై స్పందించారు. వాళ్లతో, వీళ్లతో తిట్టిస్తామంటే ప్రజలన్నీ గమనిస్తారని తెలిపారు. ఇక ప్రజల్లో కాంగ్రెస్‌పై కోపం ఉన్నా, ప్రభుత్వ పథకాలు ఏ ఒక్కటీ అమలు కాకపోయినా జూబ్లీహిల్స్‌లో ఆ పార్టీ గెలవడానికి కారణం ప్రతిపక్షాలుగా బీఆర్ఎస్, బీజేపీల వైఫల్యమేనన్నారు. అందుకే ఆ బాధ్యతను తెలంగాణ జాగృతి తీసుకుందని తెలిపారు. కవిత తొలుత మధిర నియోజకవర్గంలోని ఎర్రుపాలెం మండలం జమలాపురం వేంకటేశ్వరస్వామి ఆలయా న్ని సందర్శించారు. అనంతరం మధిర పట్టణంలో లెదర్‌పార్కు ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలిం చారు. తరువాత సత్తుపల్లి నియోజకవర్గంలోని పెనుబల్లి మోడల్ స్కూల్‌ను సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. యాతాలకుంటలో సీతారామ ఎత్తిపోతల పథకం 9వప్యాకేజీ టన్నెల్ నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రాజెక్టు నిర్మాణంలో తీవ్ర జాప్యం జరుగుతోందని, దీంతో రూ.7కోట్లతో మొదలైన ఈ ప్రాజెక్టు అంచనా రూ.19కోట్లకు పెరిగిందన్నారు. అక్కడి నుంచి కవిత తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. తెలంగాణలోని కొత్త బొగ్గు బ్లాకులను జాతీయస్థాయిలో వేలం పాట పెట్టడంతో నష్టం మనకేనన్నారు. సత్తుపల్లిలోని వెంగళరావునగర్‌లో జేవీఆర్ ఓసీలోని కార్మికులతో కవిత మాట్లాడారు. సింగరేణికి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.40వేల కోట్లు బకాయి పడిందన్నారు.


## సౌదీ ఘటనపై జై శంకర్ దిగ్భ్రాంతి

**న్యూఢిల్లీ,నవంబర్17:** సౌదీ అరేబియాలోని మదీనాలో భారతీయ పౌరులకు జరిగిన ప్రమాదంపై కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ట్వీట్ పెట్టారు జై శంకర్. రియాద్‌లోని భారత రాయబార కార్యాలయం, జెడ్డాలోని కాన్సులేట్ ఈ ప్రమాదంలో ప్రభావితమైన భారతీయ పౌరులు, కుటుంబాలకు పూర్తి మద్దతు ఇస్తున్నాయని తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని జై శంకర్ ప్రార్థించారు.

## ఓట్ల చోరీ మాని.. చేతనైతే

# అభివృద్ధి చేయండి

- బీజేపీ నేతలకు మహేశ్ గౌడ్ హితవు
- ఈసీ నోరు మెదపట్లేదేం?: పొన్నం
- ఓట్ చోరీపై యూత్ కాంగ్రెస్ నిరసన



**హైదరాబాద్, నవంబరు 17:**
ఓట్ల దొంగతనం వల్లే బిహార్‌లో ఎన్డీయే గెలిచిందని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఎన్డీయే కంటే మహాగట్‌బంధన్‌కు ఎక్కువ ఓట్లు వచ్చాయని, అయినా ఎన్డీయేనే గెలవడం వెనుక ఆంతర్యమేంటని ప్రశ్నించారు. రాజ్యాంగ బద్ధంగా అక్కడ ఎన్నికలు జరిగుంటే మహాగట్ బంధన్‌కు 200 సీట్లు వచ్చుండేవన్నారు. కేంద్రం ఎన్నికల కమిషన్ బీజేపీకి అనుబంధ సంఘంలా మారిందని మండిపడ్డారు. బీజేపీ నేతలు ఓట్ల దొంగతనం మానుకోవాలని, చేతనైతే దేశాన్ని అభివృద్ధి చేసి చూపాలని హితవు పలికారు. 'సర్' పేరిట బిహార్‌లో సెక్యులర్ ఓట్లను తొలగించారని ఆరోపిం చారు. భవిష్యత్తులో తెలంగాణలోనూ సర్ పేరిట సెక్యులర్ ఓట్లను తొలగించే ప్రమాదం ఉందని, కాంగ్రెస్ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓట్ చోరీకి వ్యతిరేకంగా సోమవారం గాంధీభవన్‌లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహా నిరసన కార్యక్రమం జరిగింది. ఇందులో మంత్రి పొన్నం ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్, ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివచరణ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేశ్‌గౌడ్ మాట్లాడుతూ.. ఓట్ చోరీపై ప్రజలను చైతన్యపరుస్తూ రాహుల్ గాంధీ ఎనలేని పోరాటం చేశారన్నారు. అధికారమే పరమావధిగా ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్ షా ఓట్ చోరీకి పాల్పడ్డారని విమర్శించారు. మంగళవారం నుంచి ఓట్ చోరీకి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా సంతకాల సేకరణ ఉధృతం చేయనున్నట్లు చెప్పారు. ఒక వ్యక్తి కోసమో తాత్కాలిక లబ్ధి కోసమో ఇలా ఓట్ చోరీ చేస్తే దేశానికే నష్టం జరుగుతుందన్నారు. యువత దీన్ని అర్థం చేసుకోవాలని కోరారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ.. ఓట్ చోరీని రాహుల్ ఆధారాలతో సహా బయటపెట్టినా.. ఈసీ ఎందుకు నోరు మెదపట్లేదని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడటంలో యూత్ కాంగ్రెస్ నాయకులు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు.

# ఐబొమ్మ ద్వారా బెట్టింగ్ యాప్‌ల ప్రచారం

- ఉచిత సినిమా ఎరతో 50లక్షల మంది డేటా తస్కరణ
- వాటిని సైబర్ నేరగాళ్లు వాడుకొనే ప్రమాదముంది - రవి వందల కోట్లు క్రిప్టో కరెన్సీగా తరలించాడు
- మేమే పట్టుకున్నాం... ఎవరూ సహకరించలేదు: సజ్జనార్ - విలేకరుల సమావేశంలో పైరసీ వివరాల వెల్లడి
- లక్షల మంది కష్టం దోచుకున్నారు: చిరంజీవి - ఉచితం వెనుక ప్రాణాంతక ముప్పు: రాజమౌళి
- ఐబొమ్మ, బప్పంటీవీ వెబ్‌సైట్ల మూసివేత - సజ్జనార్‌కు పవన్ కల్యాణ్ అభినందనలు



**హైదరాబాద్ సిటీ, నవంబరు 17:**
ఐబొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడు ఇమ్మడి రవి వల్ల సినిమా రంగానికే కాకుండా సమాజానికి కూడా బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ రూపంలో తీరని నష్టం జరిగిందని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ తెలిపారు. దీన్ని కట్టడి చేయడంలో భాగంగా రవిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు. సినీ హీరోలు చిరంజీవి, నాగార్జునలతో పాటు దర్శకుడు రాజమౌళి, నిర్మాతలు దిల్‌రాజు, సురేష్ బాబులతో కలిసి పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సోమవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సజ్జనార్ మాట్లాడుతూ, ఇమ్మడి రవిపై ఐటీ యాక్ట్, కాపీ రైట్ యాక్ట్, బీఎన్ఎసలోని పలు సెక్షన్ల కింద నాలుగు కేసులు నమోదు చేశామని తెలిపారు. రవి కొత్త సినిమాల పైరసీ ద్వారా సినీ పరిశ్రమకు నష్టం చేశారని చెప్పారు. వెబ్‌సైట్లో బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ చేస్తున్నాడని, ఆ యాప్‌లలో డబ్బులు పోగొట్టుకొని అప్పుల పాలై చాలా మంది ఆత్మహత్యలు చేసుకున్నారని వెల్లడించారు. ఐ బొమ్మ మాస్టర్ మైండ్ రవి వద్ద 1972 నాటి గాడ్‌ఫాదర్ సినిమా మొదలు ఇటీవల వచ్చిన ఓజీ సినిమా వరకు హాలీవుడ్, టాలీవుడ్, బాలీవుడ్, ఇతర భాషల సినిమాల పైరేటెడ్ కాపీలు 21వేల వరకు ఉన్నాయని తెలిపారు. పైరసీతో రూ.20 కోట్లు సంపాదిందించాడని, అందులో రూ.3 కోట్లు సీజ్ చేశామని వెల్లడించారు. ఐబొమ్మ వెబ్‌సైట్ల ద్వారా లక్షల మంది ప్రేక్షకులను 1విన్, 1ఎక్స్ బెట్ వంటి అక్రమ బెట్టింగ్ వేదికల వైపు మళ్లించాడని చెప్పారు. రవి వద్ద 50 లక్షల మంది సబ్‌స్క్రైబర్ల సమాచారం ఉందని, దీన్ని సైబర్ నేరగాళ్లు వాడుకునే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ డేటాను ఎవరెవరికి అందించారనే విషయమై లోతైన విచారణ చేపడుతామని చెప్పారు. రవి లేటెస్ట్ టెక్నాలజీ వినియోగించి ఉదయం థియేటర్‌లో రిలీజైన సినిమాను సాయంత్రానికే ఐబొమ్మలో పెట్టేవాడన్నారు. ఈ కేసులో దుద్దెల శివాజీ, సురస్త ప్రశాంత్‌లను కూడా అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఐబొమ్మ, బప్పం టీవీ కొన్నేళ్లుగా సినిమాలను పైరసీ చేస్తున్నాయని, కొన్ని సినిమాలను థియేటర్లలో విడుదల కాగానే కొన్ని సినిమాలను ఓటీటీలో విడుదల కాగానే గంటల వ్యవధిలోనే రెండు వెబ్‌సైట్లలో అప్‌లోడ్ చేస్తున్నారని తెలిపారు. థియేటర్లలో కెమెరాలు పెట్టి, ఓటీటీ ప్లాట్ ఫామ్‌లో స్క్రీన్ రికార్డ్ చేస్తూ ఆ వీడియోలను వెబ్‌సైట్లలో అప్‌లోడ్ చేశారని తెలిపారు. రెండు వెబ్‌సైట్లనూ నిలిపివేశామని తెలిపారు. పైరసీ చేయడంలో ఎలాంటి తప్పు లేదంటూ కొందరు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని, ఇలా చేయడం చట్టప్రకారం శిక్షార్హమని చెప్పారు. ఈ వెబ్‌సైట్ల అక్రమ బెట్టింగ్, గేమింగ్ సైట్లకు యూజర్లను బలవంతంగా మళ్లిస్తున్నారని, వ్యక్తిగత డేటా కూడా దొంగతనానికి గురవుతోందని తెలిపారు. క్షుణ్ణంగా దర్యాప్తు చేసేందుకు వారం రోజుల కస్టడీ కోరుతున్నామని చెప్పారు. వెబ్‌సైట్ బ్లాక్ చేస్తే 5 కోట్ల మందికి పైగా యూజర్ల సమాచారం తమ దగ్గర ఉందని రవి బెదిరింపులకు దిగిన విషయాన్ని సజ్జనార్ ప్రస్తావించారు. "వేరే దేశంలో ఉండి దమ్ముంటే పట్టుకోండి అని సవాల్ విసిరాడు. ఇప్పుడు ఎక్కడున్నారో చూడండి. తప్పు చేసిన వాళ్లు, చేస్తున్న వాళ్లు చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరు" అన్నారు. రవి బ్యాంక్ ఖాతాల్లో ఉన్న రూ.3 కోట్లు ఫ్రీజ్ చేశామని, మూడు మొబైల్ ఫోన్లు, మూడు ల్యాప్‌టాపలు, ఆరు సీపీయూలు, 10 బ్యాంకు పాస్‌బుక్‌లు, 35 వివిధ బ్యాంకులకు చెందిన చెక్‌బుక్‌లతో పాటు 34 బ్యాంకుల డెబిట్/క్రెడిట్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. అదనపు పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు, డీసీపీ దారా కవిత నేతృత్వంలో సైబర్ క్రైం యూనిట్ ఈ కేసును ఛేదించినట్లు తెలిపారు.

# సౌదీ అరేబియాలో ఘోర బస్సు ప్రమాదం

- డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొన్న టూరిస్ట్ బస్సు - మంటలు చెలరేగడంతో 46 మంది మృత్యువాత
- బతికి బయటపడ్డ ఒకే ఒక్కడు - మృతులంతా హైదరాబాద్ పాతబస్తీ వాసులు
- మక్కాకు వెళుతుండగా ప్రమాదం

**హైదరాబాద్,నవంబర్17:** సౌదీ అరేబియాలో ఘోర విషాద ఘటన చోటుచేసుకుంది. మదీనాకు సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 45 మంది హైదరాబాదీలు మృతిచెందారు. యాత్రికులతో వెళ్తోన్న బస్సు.. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. సౌదీ అరేబియాలో సోమవారం తెల్లవారుజామున ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మదీనాకు సమీపంగా భారీ రోడ్డు ప్రమాదం సంభవించింది. మక్కా నుంచి మదీనా వెళుతున్న యాత్రికుల బస్సు డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో మంటలు చెలరేగి పెద్ద దుర్ఘటన చోటుచేసుకుంది. ఈమంటల్లో హైదరాబాద్‌కు చెందిన 45 మంది యాత్రికుల ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తెలిపిన వివరాల ప్రకారం 54 మంది యాత్రికుల బృందం నవంబర్ 9 న హైదరాబాద్ నుంచి జెడ్డాకు బయలు దేరింది. నవంబర్ 23 వరకు టూర్‌ను ప్లాన్ చేశారు. వారిలో నలుగురు ముందుగానే కారులో మదీనాకు వెళ్లగా, మరో నలుగురు మక్కాలోనే నిలిచిపోయారు. మిగిలిన 46 మంది బస్సులో ప్రయాణం కొనసా గించారు. మదీనా నుండి సుమారు 25 కిలోమీటర్ల దూరంలో బస్సు చమురు ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో ఒక్కసారిగా అగ్నిప్రమాదం చెలరేగిం దని తెలిపారు. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనగానే మంటలు చెలరేగి బస్సు మొత్తం వ్యాపించాయి. ప్రమాద సమయంలో యాత్రికులంతా నిద్రలో ఉండటంతో మృతుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ప్రమాదంలో అబ్దుల్ షోయబ్ అనే యాత్రికుడు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డాడు. అతను ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మరణించిన వారిలో మల్లేపల్లి, బజార్‌ఘాట్, ఆసిఫ్‌నగర్ ప్రాంతాల వారూ ఉన్నట్లు తెలుస్తోంది.

# సౌదీలో హైదరాబాద్ యాత్రికుల ఘోర రోడ్డు ప్రమాదం

- 46 మందిలో ఒక్కడే బతికాడు సౌదీ బస్ ప్రమాదంలో విషాదం
- డీజిల్ ట్యాంకర్ ఢీకొట్టడంతో బస్సు అగ్నికీలల్లో దగ్ధం
- 45 మంది యాత్రికుల మృతిఅబ్దుల్ షోయబ్ మాత్రమే ప్రాణాలతో బయటపాటు
- సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- కంట్రోల్ రూమ్ నంబర్లు: 091 79979 59754, 091 99129 19545



**హైదరాబాద్, 17 (డిజైనర్ టెక్ గురు ప్రతినిధి):** సౌదీ అరేబియాలో మదీనాకు సమీపంగా హైదరాబాద్ యాత్రికులతో వెళ్తున్న బస్సు ఘోర ప్రమాదానికి గురైంది. మక్కా నుంచి బయల్దేరిన ఈ బస్సును డీజిల్ ట్యాంకర్ బలంగా ఢీకొట్టడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి బస్సు నిమిషాల్లోనే అగ్నికీలల్లో చిక్కుకుంది. బస్సులో మొత్తం 46 మంది ప్రయాణికులు ఉండగా, వారిలో 45 మంది మంటల్లో కాలిపోయి మృతి చెందారు. ప్రమాద తీవ్రత అంత ఎక్కువగా ఉండటంతో రక్షణ చర్యలకు కూడా అవకాశం లేకుండా పోయింది. సంఘటన జరిగిన ప్రాంతంలో భారీ విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ భయంకర ప్రమాదం నుంచి ఒక్క వ్యక్తి మాత్రమే ప్రాణాలతో బయటపడ్డాడు హైదరాబాద్‌కు చెందిన 24 ఏళ్ల మొహమ్మద్ అబ్దుల్ షోయబ్. అతను డ్రైవర్ పక్కన కూర్చోవడంతో మంటలు వ్యాపించేలోపే బయటపడగలిగాడని అధికారులు వెల్లడించారు. తీవ్ర గాయాలతో బాధపడుతున్న షోయబ్‌ను స్థానిక హాస్పిటల్‌కు తరలించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు అందలేకపోయినా, ఈ ప్రమాదంలో షోయబ్ కుటుంబ సభ్యులందరూ మృతి చెందినట్టు సమాచారం రావడం మరింత దుర్ఘటనాత్మక వాతావరణాన్ని సృష్టించింది. మృతులందరూ హైదరాబాద్‌కు

చెందిన వారేనని విదేశాంగ వర్గాలు ధృవీకరిస్తున్నాయి. నవంబర్ 9న జెడ్డాకు బయల్దేరిన 54 మంది హైదరాబాద్ యాత్రికుల బృందం ఈ నెల 23 వరకు మక్కా%-%మదీనా యాత్ర కొనసాగించాలని ప్లాన్ చేసుకుంది. వారిలో నలుగురు ముందుగా కారులో మదీనాకు వెళ్లగా, మరో నలుగురు మక్కాలోనే నిలిచిపోయారు. మిగిలిన 46 మంది ప్రత్యేక బస్సులో మదీనాకు బయల్దేరారు. మదీనాకు 25 కిలోమీటర్ల దూరంలో బస్సు వేగంగా వెళ్తుండగా వ్యతిరేక దిశ నుంచి వచ్చిన డీజిల్ ట్యాంకర్ ఢీకొట్టడంతో బస్సు దగ్ధమై పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. ఈ మంటల్లో చిక్కుకుని 45 మంది యాత్రికులు బయటపడే అవకాశం లేకుండా పోయిందని స్థానిక అధికారులు వివరించారు. ఈ ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంపై పూర్తి వివరాలు తెలుసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీకి ఆదేశాలు జారీ చేశారు. విదేశాంగ శాఖ, సౌదీ ఎంబసీతో సమన్వయం చేసి తక్షణ సహాయక చర్యలను ప్రారంభించేందుకు సీఎం ఆదేశించారు. దాంతో ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు ఢిల్లీలో ఉన్న కో-ఆర్డినేషన్ సెక్రటరీ గౌరవ్ ఉప్పల్‌తో మాట్లాడి అవసరమైన సూచనలు చేశారు. అదేవిధంగా కుటుంబ సభ్యులకు సమాచారాన్ని చేరవేయడానికి సచివాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు.

# సౌదీ బస్ ప్రమాదం: తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తం

- వీసీ సజ్జనార్ స్పందనతో కలకలం - హైదరాబాద్ యాత్రికుల వివరాల సేకరణ ప్రారంభం
- పిలిగ్రిమ్స్ కుటుంబాలకు సమాచారం చేరవేతపై దృష్టి



**హైదరాబాద్, 17-11-2025 (డిజైనర్ టెక్ గురు ప్రతినిధి):** సౌదీ అరేబియాలో భారత యాత్రికులను తీసుకెళ్తున్న బస్సు ప్రమాదం విషాదకర మలుపు తీసుకుంది. ఈ బస్సులో మొత్తం 46 మంది ఉన్నారని ప్రాథమిక సమాచారం చెబుతుండగా, అందులో ఒక్క వ్యక్తి మాత్రమే ప్రాణాలతో బయటపడటం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ప్రమాద స్థితిగతులపై అధికారిక సమాచారం కోసం దేశ వ్యాప్తంగా ఉన్న కుటుంబాలు ఎదురుచూస్తున్నాయి. ప్రమాదంపై సమాచారం అందిన వెంటనే తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. బస్సులో ఉన్న వారిలో హైదరాబాద్‌కు చెందిన పలువురు ఉన్నట్టు భావించడం వల్ల రాష్ట్ర యంత్రాంగం మరింత వేగంతో వివరాలు సేకరిస్తోంది. ముఖ్యంగా సౌదీ అధికారులు, భారత దౌత్యపరిషత్‌తో నిరంతరంగా సంప్రదింపులు కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై తెలంగాణ రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారి వీ.సీ. సజ్జనార్, %స్రూా% స్పందించారు. జరిగిన ప్రమాదం అత్యంత దుర్ఘటనమని, మొదటి సమాచారం ప్రకారం 46 మందిలో ఒక్కరే బ్రతికి బయటపడ్డారని తెలిపారు. హైదరాబాద్ నుంచి ప్రయాణించిన యాత్రికుల వివరాలను సేకరించేందుకు అన్ని శాఖలను మోహరించి చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఇక మృతుల గుర్తింపును పూర్తి చేయడం, వారి స్వదేశానికి రవాణా, కుటుంబాలకు సమాచారాన్ని అందించడం వంటి అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో సమన్వయం చేస్తోంది. ప్రమాదంపై మరిన్ని వివరాలు త్వరలోనే అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

# ఓటు చోరీపై కాంగ్రెస్ మహా నిరసన

- గాంధీ భవన్‌లో మంత్రి పోన్నం ప్రభాకర్ దీక్షిత సందేశం -- దేశవ్యాప్తంగా ఓటు చోరీ ఉధృతి ఎన్నికల కమిషన్‌పై ప్రశ్నలు
- ప్రజాస్వామ్య రక్షణ కోసం కాంగ్రెస్ నిరసనల పిలుపు - సౌదీ బస్ ప్రమాదంలో మృతులకు యూత్ కాంగ్రెస్ నివాళులు



**హైదరాబాద్, నవంబర్ 17 (డిజైనర్ టెక్ గురు ప్రతినిధి):** దేశవ్యాప్తంగా జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్న ఓటు చోరీ ఘటనలపై కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. తెలంగాణ గాంధీ భవన్‌లో జరిగిన మహా నిరసన కార్యక్రమంలో పాల్గొన్నమంత్రి పోన్నం ప్రభాకర్, బీజేపీ ప్రభుత్వం వివిధ మార్గాల్లో ఓటర్ల పేరు తొలగించడం, ఓటు చోరీకు పూనుకోవడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని హెచ్చరించారు. రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా చేసిన ఉదాహరణలు దీనికి బలమైన సాక్ష్యాలని పేర్కొన్నారు.ఎన్నికల కమిషన్ ఎందుకు ఈ అక్రమాలను బయటపెట్టడంలో విఫలమవుతోందని పోన్నం ప్రశ్నించారు. స్వాతంత్ర్య సమరయోధుల వారసత్వంతో నడిచే కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని సంకల్పించిందన్నారు. యూత్ కాంగ్రెస్ సైనికుల్లా ప్రజాస్వామ్య రక్షణకు కట్టుబడి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ భాను చిబ్, రాష్ట్ర అధ్యక్షుడు శివచరణ్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులతో పాటు అనేక మంది యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. నిరసనలో ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటర్ హక్కులపై మరింత జాగృతి సృష్టించాల్సిన అవసరాన్ని నాయకులు ప్రస్తావించారు. నిరసన కార్యక్రమం సందర్భంగా సౌదీ అరేబియా బస్ ప్రమాదంలో మృతి చెందిన భారత యాత్రికులకు యూత్ కాంగ్రెస్ నివాళులు అర్పించింది. కార్యక్రమం అంతటా ఘనంగా నివాళులు సమర్పించి బాధిత కుటుంబాలకు ఐక్యత తెలిపింది.

# కాశీ విశ్వేశ్వరుడి దర్శనం మంత్రి అనిత ప్రత్యేక పూజలు

- కార్తీక మాసంలో పవిత్ర యాత్ర - కుటుంబంతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు
- రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం దైవ ఆశీస్సుల ప్రార్థన



**కాశీ, నవంబర్ 17 (డిజైనర్ టెక్ గురు ప్రతినిధి):** కార్తీక మాసం సందర్భంగా కాశీ విశ్వేశ్వరుల ఆలయాన్ని సందర్శించిన మంత్రి అనిత వంగలపూడి కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పవిత్ర మాసంలో కాశీ దర్శనం లభించడం పూర్వజన్మ సుకృతమని భావిస్తూ, ఆమె హారతులు, అభిషేకాలు, నైవేద్యాలతో సంప్రదాయ పూజల్లో పాల్గొన్నారు. కార్తీక సోమవారం సందర్భంగా కాశీ వీధుల్లో భక్తి వాతావరణం నెలకొనగా, అనిత వంగలపూడి కుటుంబంతో కలిసి ఆలయం పరిసరాల్లో దైవ దర్శనం చేసుకున్నారు. పూజారులు ప్రత్యేక ఆశీర్వాదాలు అందించగా, ఈ సందర్భంగా ఆమె భక్తి భావనను వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలు సుఖంగా, సంతోషంగా ఉండాలని, కష్టాలు తొలగిపోవాలని దేవదేవుని ఆశీస్సులు కోరుకున్నట్లు అనిత తెలిపారు. రాష్ట్రానికి శాంతి, అభివృద్ధి, ఐక్యత కలగాలని ఆమె ప్రార్థించారు. కాశీలో కార్తీక మాస ప్రత్యేక ఉత్సవాలు కొనసాగుతున్న నేపథ్యంలో, అనేక ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో వచ్చి దైవ దర్శనం పొందుతున్నారు.

# విద్యార్థుల భద్రతపై కవిత ఆందోళన

- టేకులపల్లిలో మోడల్ స్కూల్ దయనీయ స్థితి
- ప్రమాదకరంగా మారిన హాస్టల్ భవనం - భోజనంలో పురుగులు ఆరోగ్యంపై తీవ్ర ముప్పు
- రాష్ట్రవ్యాప్తంగా హాస్టళ్లలో సమస్యలే సమస్యలు - కల్వకుంట్ల కవిత



**ఖమ్మం, నవంబర్ 17 (డిజైనర్ టెక్ గురు ప్రతినిధి):** ఖమ్మం జిల్లాలోని టేకులపల్లి మోడల్ స్కూల్ పరిస్థితిని కల్వకుంట్ల కవిత ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాల హాస్టల్ భవనం పూర్తిగా ప్రమాదకర స్థితికి చేరి, విద్యార్థులు అసురక్షిత వాతావరణంలో ఉన్నారని ఆమె తెలిపారు. భవనం పగుళ్లు, పాడైన గోడలు విద్యార్థుల భద్రతను పూర్తిగా ప్రశ్నార్థకంగా మార్చాయని పేర్కొన్నారు. కొద్దిరోజుల క్రితం హాస్టల్ భోజనంలో బొద్దింకలు, పురుగులు ఉండటంతో పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనను కవిత వివరిస్తూ, ప్రభుత్వ నిర్వహణలోని మోడల్ స్కూళ్లు, గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో ఎంత అధ్వాన్న పరిస్థితులు నెలకొన్నాయో సూటిగా వెల్లడించారు. దీనిపై తక్షణ చర్యలు లేకపోవడం ఆందోళనకరమని ఆమె అన్నారు. రాష్ట్రంలో తాను ఏ జిల్లా పర్యటనకు వెళ్లినా అక్కడి హాస్టళ్లలో, స్కూళ్లలో సమస్యలు పెద్ద సంఖ్యలో ఎదురవుతున్నాయని కవిత ఆరోపించారు. ఈ పరిస్థితులు విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలో నెడుతున్నాయని, కొన్ని చోట్ల నీరు, మరుగుదొడ్ల వంటి మౌలిక వసతులే అందుబాటులో లేవని ఆమె పేర్కొన్నారు.సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కవిత డిమాండ్ చేశారు. విద్యార్థుల భద్రత, ఆరోగ్యం ప్రాధాన్యతగా తీసుకొని, హాస్టళ్లను సురక్షితంగా మార్చే తగిన చర్యలు త్వరితంగా చేపట్టాలని ఆమె స్పష్టం చేశారు.

# విద్యార్థుల భద్రతపై కవిత ఆందోళన

- టేకులపల్లిలో మోడల్ స్కూల్ దయనీయ స్థితి
- ప్రమాదకరంగా మారిన హాస్టల్ భవనం
- భోజనంలో పురుగులు ఆరోగ్యంపై తీవ్ర ముప్పు
- రాష్ట్రవ్యాప్తంగా హాస్టళ్లలో సమస్యలే సమస్యలు
- కల్వకుంట్ల కవిత



**ఖమ్మం, నవంబర్ 17 (డిజైనర్ టెక్ గురు ప్రతినిధి):** ఖమ్మం జిల్లాలోని టేకులపల్లి మోడల్ స్కూల్ పరిస్థితిని కల్వకుంట్ల కవిత ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాల హాస్టల్ భవనం పూర్తిగా ప్రమాదకర స్థితికి చేరి, విద్యార్థులు అసురక్షిత వాతావరణంలో ఉన్నారని ఆమె తెలిపారు. భవనం పగుళ్లు, పాడైన గోడలు విద్యార్థుల భద్రతను పూర్తిగా ప్రశ్నార్థకంగా మార్చాయని పేర్కొన్నారు. కొది రోజుల క్రితం హాస్టల్ భోజనంలో బొద్దింకలు, పురుగులు ఉండటంతో పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనను కవిత వివరిస్తూ, ప్రభుత్వ నిర్వహణలోని మోడల్ స్కూళ్లు, గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో ఎంత అధ్వాన్న పరిస్థితులు నెలకొన్నాయో సూటిగా వెల్లడించారు. దీనిపై తక్షణ చర్యలు లేకపోవడం ఆందోళనకరమని ఆమె అన్నారు. రాష్ట్రంలో తాను ఏ జిల్లా పర్యటనకు వెళ్లినా అక్కడి హాస్టళ్లలో, స్కూళ్లలో సమస్యలు పెద్ద సంఖ్యలో ఎదురవుతున్నాయని కవిత ఆరోపించారు. ఈ పరిస్థితులు విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలో నెడుతున్నాయని, కొన్ని చోట్ల నీరు, మరుగుదొడ్ల వంటి మౌలిక వసతులే అందుబాటులో లేవని ఆమె పేర్కొన్నారు.సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కవిత డిమాండ్ చేశారు. విద్యార్థుల భద్రత, ఆరోగ్యం ప్రాధాన్యతగా తీసుకొని, హాస్టళ్లను సురక్షితంగా మార్చే తగిన చర్యలు త్వరితంగా చేపట్టాలని ఆమె స్పష్టం చేశారు.



# మంత్రివర్గం ప్రగాఢ సానుభూతి

- ప్రభుత్వ ప్రతినిధి బృందాన్ని సౌదీకి పంపాలని నిర్ణయం

- అంత్యక్రియలకు బాధిత కుటుంబ సభ్యుల ప్రయాణానికి ప్రభుత్వ సాయం సౌదీ బస్ ప్రమాదం బాధిత కుటుంబాలకు 5 లక్షల పరిహారం మంత్రివర్గ నిర్ణయం - మృతుల కుటుంబాలకు




**హైదరాబాద్, నవంబర్ 17 (డిజైనర్ టెక్ గురు ప్రతినిధి):** సౌదీ ఆరేబియాలో మక్కా నుంచి మదీనాకు ప్రయాణిస్తున్న బస్సు ప్రమాదంలో మరణించిన తెలంగాణ రాష్ట్రానికి చెందిన యాత్రికుల కుటుంబాలకు 5 లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈరోజు మంత్రివర్గ సమావేశం ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపింది. ప్రమాదంపై మరిన్ని వివరాలు సేకరించడం, కుటుంబాలకు అవసరమైన సహాయాన్ని అందించడం కోసం మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ నేతృత్వంలో ప్రత్యేక ప్రభుత్వ బృందాన్ని సౌదీ అరేబియాకు పంపాలని కేబినెట్ నిర్ణయించింది. ఈ బృందంలో ఎంఐఎం ఎమ్మెల్యే ఒకరు, మైనారిటీ శాఖకు చెందిన ఒక అధికారి ఉంటారని వెల్లడించింది. మృతుల కుటుంబ సభ్యుల నిర్ణయం ప్రకారం, మత సంప్రదాయాలకు అనుగుణంగా సౌదీలోనే అంత్యక్రియలు జరపడానికి ప్రభుత్వం సహకరించనుంది. ఇందుకోసం ప్రతి బాధిత కుటుంబం నుంచి ఇద్దరు సభ్యులు సౌదీ అరేబియాకు వెళ్లే విధంగా అవసరమైన పాస్‌పోర్ట్, వీసా, ప్రయాణ ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ విపత్కర సమయంలో ప్రభుత్వమంతా బాధిత కుటుంబాల పక్కన నిలుస్తుందని, అవసరమైన అన్ని చర్యలు అత్యవసరంగా చేపట్టబడతాయని కేబినెట్ సమావేశం స్పష్టం చేసింది.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం

- గిరిజన ప్రాంతాలకు అదనపు కేటాయింపులు: మంత్రి పొంగులేటి

- గత ప్రభుత్వ నిర్మాణాలు లోపాలతో ఉన్నాయన్న విమర్శ

- ప్రతి గ్రామంలో పెద్దఎత్తున ఇందిరమ్మ ఇండ్ల పనులు పురోగతి



**ఇల్లందు, నవంబర్ 17 (డిజైనర్ టెక్ గురు ప్రతినిధి):** రాష్ట్రంలో పేదల గృహ నిర్మాణ ప్రక్రియ వేగంగా సాగుతున్నదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. దశాబ్ద కాలం పాలించిన గత ప్రభుత్వాలు ఆత్మగౌరవ భవనాలు కడతామని చెప్పినా, మొండి గోడలతో ఉన్న నిర్మాణాలు మాత్రమే కనిపిస్తున్నాయని ఆయన విమర్శించారు. నిజమైన ప్రణాళికతో పేదల కోసం ఇళ్లు కట్టేది ప్రస్తుత ప్రజా ప్రభుత్వమేనని అన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పెద్దఎత్తున జరుగుతుందని, ఇప్పటికే అనేక లబ్ధిదారులు గృహప్రవేశాలు కూడా చేసుకుంటున్నారని మంత్రి వివరించారు. గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల్లో ఇంటి కల నెరవేరుతున్నదని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో గృహాల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టిన ప్రభుత్వం, %ఙణాా% పరిధిలోని నియోజకవర్గాలకు అదనంగా 1,500 ఇండ్లు కేటాయించి మొత్తం 5,000 ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గిరిజన కుటుంబాలు సురక్షిత గృహాలను పొందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇల్లందు మండల కేంద్రంలో గిరిజన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను మంత్రి స్వయంగా పంపిణీ చేశారు. లబ్ధిదారుల కలల ఇల్లు త్వరగా పూర్తవాలని, ప్రభుత్వం వారి అభివృద్ధికి అండగా నిలుస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

# ఐబొమ్మ బప్పం పై గట్టి వేట

- భారీ పైరసీ నెట్‌వర్క్‌ను ఛేదించిన హైదరాబాద్ సైబర్ క్రైమ్

- 65కి పైగా మిర్రర్ వెబ్‌సైట్లు నిర్వహించిన ప్రధాన నిందితుడు అరెస్ట్

- పిరసీ సైట్ల నుంచి బెట్టింగ్ ప్లాట్‌ఫారమ్‌లకు వినియోగదారుల మళ్లింపు

- 'కాంతారా చాప్టర్ 1', 'డ్యూడ్', 'మిరాయ్' వంటి కొత్త సినిమాల పైరసీపై దర్యాప్తు



**హైదరాబాద్, నవంబర్ 17 (డిజైనర్ టెక్ గురు ప్రతినిధి):** టాలీవుడ్ చిత్ర పరిశ్రమకు భారీ నష్టాన్ని కలిగిస్తున్న అంతర్జాతీయ స్థాయి పైరసీ మాఫియాపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసు బృందం పెద్ద వేట చేపట్టింది. ఐబొమ్మ%–%బప్పం పైరసీ నెట్‌వర్క్‌ను నిర్వహిస్తున్న ప్రధాన నిందితుడు ఎమండి రవిను పోలీసులు అరెస్టు చేసినట్లు ఐపీఎస్ అధికారి వీ.సీ. సజ్జనార్ వెల్లడించారు. నిందితుడు 65కు పైగా మిర్రర్ వెబ్‌సైట్లను నడుపుతూ, కొత్తగా విడుదలయ్యే తెలుగు సినిమాలను అక్రమంగా అప్‌లోడ్ చేసి, చిత్ర పరిశ్రమకు వేల కోట్లు నష్టం కలిగించినట్లు దర్యాప్తులో తేలింది. పైరసీ సైట్లకు వచ్చే ట్రాఫిక్‌ను వంటి బెట్టింగ్ ప్లాట్‌ఫారమ్‌లకు అక్రమంగా మళ్లించి, పెద్ద మొత్తంలో ఆర్థిక మోసాలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఇటీవలి కాలంలో విడుదలైన 'కాంతారా చాప్టర్ 1', 'డ్యూడ్', 'మిరాయ్' వంటి సినిమాలు ఈ నెట్‌వర్క్‌లో అక్రమంగా అప్‌లోడ్ చేయబడ్డాయి. పెద్ద ఎత్తున డేటా విశ్లేషణ, డిజిటల్ సాక్ష్యాలు, అంతర్జాతీయ లాగ్ ట్రాకింగ్ ఆధారంగా ఈ ఆపరేషన్‌ను పోలీసులు విజయవంతంగా పూర్తి చేశారు. సైబర్ క్రైమ్ విభాగం ఈ కేసును విస్తృతంగా దర్యాప్తు చేస్తూ, ఈ నెట్‌వర్క్‌కు సంబంధించి మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉందని అధికారులు తెలియజేశారు.

# కొమురవెల్లి మల్లన్న జాతర ఏర్పాట్లు వేగవంతం

- మంత్రి కొండ సురేఖ అధికారి సమీక్ష - వీడియో కాన్ఫరెన్స్‌లో అన్ని శాఖలకు సమన్వయ ఆదేశాలు

- భద్రత, రవాణా, నీరు, పారిశుద్ధ్యం ప్రాధాన్య అంశాలు - - జాతర ప్రారంభానికి ముందే అన్నీ పనులు పూర్తి చేయాలన్న స్పష్టమైన సూచనలు



**సిద్దిపేట, నవంబర్ 17 (డిజైనర్ టెక్ గురు ప్రతినిధి):** రాబోయే కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామివారి కళ్యాణం మరియు జాతరను అత్యంత వైభవంగా, శ్రద్ధాభక్తులతో నిర్వహించేందుకు అన్ని విభాగాలు సిద్ధంగా ఉండాలని మంత్రి కొండ సురేఖ స్పష్టం చేశారు. సిద్దిపేట జిల్లా ఎండోమెంట్ ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆమె, జాతరకు లక్షలాదిగా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలంటూ సూచనలు జారీ చేశారు. భక్తుల రాకపోకలను దృష్టిలో ఉంచుకుని రోడ్డు మార్గాలను మెరుగుపర్చడం, ట్రాఫిక్ నిర్వహణకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడం అత్యవసరమని ఆమె పేర్కొన్నారు. జాతర కాలంలో భద్రతా చర్యల పర్యవేక్షణ కోసం పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, రెవెన్యూ అధికారులు సన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు. త్రాగునీరు, పారిశుద్ధ్యం, పార్కింగ్ వంటి సేవల్లో ఎలాంటి లోపాలు ఉండకూడదని, ప్రతి అంశానికి ప్రత్యేక నోడల్ అధికారులను నియమించాలని సూచించారు. ఆలయాభివృద్ధికి సంబంధించిన పనులను పరిశీలించిన మంత్రి, పెండింగ్‌లో ఉన్న రహదారుల అభివృద్ధి, విద్యుత్ లైటింగ్, డ్రైనేజ్ సదుపాయాలను తక్షణం పూర్తి చేయాలని ఆదేశించారు. జాతర ప్రారంభానికి ముందే అన్ని పనులు పూర్తవ్వాలని స్పష్టమైన గడువు విధించారు. భక్తులకు క్యూ లైన్లలో నీడ సదుపాయాలు, వైద్య సేవలు, అత్యవసర సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. జాతర సమయంలో సాంస్కృతిక కార్యక్రమాలు, సేవా కార్యకలాపాలు నిర్వహించే వాలంటీర్లతో కూడిన ప్రత్యేక బృందాలను సమన్వయంతో పనిచేయేలా సూచించారు. భక్తుల ఆరోగ్య భద్రత కోసం వైద్య బృందాలు, అంబులెన్స్‌లు సిద్ధంగా ఉండాలని, జాతర ప్రాంతంలో బోర్డులు, గైడెన్స్ మ్యాప్‌లు ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. కొమురవెల్లి మల్లన్న జాతర రాష్ట్రంలో అత్యంత రద్దీ జాతరల్లో ఒకటైనందున, భక్తుల విశ్వాసానికి ఏమాత్రం భంగం వాటిల్లకుండా ప్రభుత్వ యంత్రాంగం పూర్తి స్థాయిలో పని చేయాలని కొండ సురేఖ పునరుద్ఘాటించారు.

## బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఉరిశిక్ష



షేక్ హసీనాకు ఉరిశిక్ష విధించిన ఐసిటి కోర్టుఢాకా అల్లర్ల కేసులో షేక్ హసీనాకు ఉరిశిక్ష ఖరారుప్రస్తుతం భారత్‌లో ఆశ్రయం తీసుకుంటున్న షేక్ హసీనాషేక్ హసీనా తీరు మానవత్వానికి మచ్చ అన్న ఐసిటికోర్టు అమాయకులను కాల్చిచంపాలని ఆదేశాలు ఇచ్చారన్న ఐసిటి కోర్టు

## బీహార్ ముఖ్యమంత్రిగా మళ్ళీ నితీష్ కుమార్



అధికారికంగా ప్రకటన..! పదవసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్న నితీష్.

## ఆయుష్మాన్ ఆసుపత్రుల దయనీయ పరిస్థితి

: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆగ్రహం

- కోసిని పల్లె దవాఖాన కూలినట్టే ఉన్న భవనం

- ఏళ్లుగా ప్రారంభం కాని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు

- ప్రభుత్వ నిర్లక్ష్యంపై కఠిన ప్రశ్నలు




**కాగజ్‌నగర్, నవంబర్ 17 (డిజైనర్ టెక్ గురు ప్రతినిధి):** సిర్పూర్ నియోజకవర్గంలో ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల పరిస్థితిపై డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కాగజ్ నగర్ మండలంలోని కోసిని గ్రామ పంచాయతీలో లక్షల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన పల్లె దవాఖాన ఏళ్లుగా పనిచేయక మూతబడి ఉండటం, భవనం చుట్టూ గడ్డి మొలిచే స్థితికి చేరడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం పేరుతో నిర్మించిన ఈ దవాఖాన ఇప్పటికీ ప్రజలకు సేవలు ప్రారంభించకపోవడం ప్రజల్లో ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. ఇదే పరిస్థితి సిర్పూర్ నియోజకవర్గంలోని అనేక ఆయుష్మాన్ ఆసుపత్రుల్లోనూ కొనసాగుతోందని ప్రవీణ్ కుమార్ వివరించారు. ప్రాంతీయ ప్రజలకు అవసరమైన ఆరోగ్య సేవలు లభించకపోవడం తీవ్ర అన్యాయం అని ఆయన అన్నారు. మీ మండలాల్లో కూడా ఇలాంటి పరిస్థితులు ఉంటే ఫోటోలు, వీడియోలను కామెంట్స్‌లో పంచాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ నిర్వహణలో ఉన్న ఆసుపత్రులు ఇలా పాడైపోవడం అనేది ప్రజా ఆరోగ్య వ్యవస్థపై ఉన్న బాధ్యతలను విస్మరించినట్టేనని ఆయన పేర్కొన్నారు. సిర్పూర్ ఎమ్మెల్యే హరీష్ పల్వాయి స్వయానా డాక్టర్ అయినప్పటికీ ప్రభుత్వ ఆసుపత్రుల స్థితి బాగా పడిపోవడం బాధాకరమని ప్రవీణ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాకలెక్టర్, జిల్లా వైద్యాధికారి తక్షణమే జోక్యం చేసుకొని ఈ దవాఖానలను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆయన డిమాండ్ చేశారు.

## రోడ్డు భద్రత కోసం 'అరైవ్ అలైవ్'

- హైదరాబాద్ సిటీ పోలీస్ సంయుక్త కార్యక్రమం

- బాధితులకు గౌరవం, కుటుంబాలకు మద్దతు ప్రధాన లక్ష్యం

- సురక్షిత డ్రైవింగ్‌కు సుమా పిలుపు: "మీ జీవితం అమూల్యం"






**హైదరాబాద్, నవంబర్ 17 (డిజైనర్ టెక్ గురు ప్రతినిధి):** హైదరాబాద్ సిటీ పోలీస్ మరియు హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ కలిసి నిర్వహిస్తున్న 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో ప్రసిద్ధ వ్యాఖ్యాత సుమ కనకాల పాల్గొన్నారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయినవారికి గౌరవం తెలపడం, కుటుంబాలకు మద్దతు ఇస్తూ, ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచడం ఈ ప్రచార లక్ష్యమని సుమ తెలిపారు. డ్రైవింగ్ సమయంలో అప్రమత్తత, ట్రాఫిక్ నిబంధనల పాటింపు అనేవి ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. "మీ జీవితం ఎంతో విలువైనది. మీ కోసం ఇంట్లో ఎదురు చూస్తున్న కుటుంబం ఉంది. కాబట్టి జాగ్రత్తగా నడపండి" అంటూ సుమ ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రజలు కలిసికట్టుగా పని చేయాల్సిన అవసరాన్ని అధికారులు, స్వచ్ఛంద సంస్థలు వివరించారు. వివిధ మార్గాల్లో ట్రాఫిక్ సేఫ్టీపై అవగాహన కార్యక్రమాలు, ప్రచార ర్యాలీలు కొనసాగనున్నాయి.

# పత్తి కొనుగోళ్లపై ప్రతిష్టంభన

**- ఎనుమాముల మార్కెట్‌లో నిలిచిన కొనుగోళ్లు**

**- సిసిఐ తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నేతలు - కేంద్ర,రాష్ట్రాలది మొద్దు నిద్ర అంటూ కెటిఆర్ విమర్శలు**



**వరంగల్,నవంబర్17:** వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో పత్తి కొనుగోళ్లపై తీవ్ర గందరగోళం నెలకొంది. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ తీరుపై రైతులు, జిన్నింగ్ మిల్లర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీసీఐ కొత్త కొర్రీలతో ఇబ్బందులు పడుతున్నామని రైతులు, వ్యాపారులు తెలిపారు. ఈ క్రమంలో నేటి నుంచి జిన్నింగ్ మిల్లుల బంద్‌కు వ్యాపారులు పిలుపునిచ్చారు. బంద్ పిలుపు నేపథ్యంలో రైతులు పత్తిని మార్కెట్‌కు తీసుకురాని పరిస్థితి. దీంతో ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ బోసిపోయింది. పత్తి కొనుగోళ్లపై ఉమ్మడి వరంగల్ జిల్లా రైతుల్లో ఆందోళన నెలకొంది. తీసిన పత్తిని అమ్ముకోలేక అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. పత్తి రైతుల బాధలపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు స్పందిస్తూ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతుంటే ఉమ్మడి జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు ఏం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రశ్నించారు. మద్దతు ధర రాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులు ఇబ్బందులు పడుతుంటే... మంత్రులు, ఎమ్మెల్యేలు జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ఉన్నారని ఫైర్ అయ్యారు. రైతుల కు మద్దతు ధర కోసం బీఆర్ఎస్ నిరసనకు దిగుతుందని వెల్లడించారు. కాంగ్రెస్ నేతలు బ్లాక్ మెయిల్ చేసి జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గెలుపొందారని.. నీళ్లు బంద్ చేస్తాం, పెన్షన్లు బంద్ పెడతామని బెదిరించారని మరో బీఆర్ఎస్ నేత రాజయ్య ఆరోపించారు. ఈ ప్రభుత్వానికి రైతుల ఉసురు తగులుతుందని వ్యాఖ్యలు చేశారు. పత్తి రైతులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు పెన్షన్ రాక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దొంగే దొంగా అన్నట్టుగా రేవంత్ పాలన ఉందనిమండిపడ్డారు. పత్తి కొనుగోళ్లపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టించి పత్తిని పండించిన తెలంగాణ రైతన్నలు, నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల మార్కెట్ యార్డుల్లో పడిగాపులు పడుతున్నారని చెప్పారు. కళ్ల ముందే పండించిన పత్తి ఈ చలికాలపు తేమకు పాడవుతోంటే ఆదుకోవాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలేమో మొద్దు నిద్ర నటిస్తున్నాయని మండిపడ్డారు. నెల రోజుల్లో 28 లక్షల టన్నుల కొనుగోలు లక్ష్యం కాగా కేవలం 1.12 లక్షల టన్నుల పత్తి కొనుగోలు చేశారంటేనే రాష్ట్రంలో నెలకొన్న పత్తి కొనుగోళ్ళ సంక్షోభానికి అద్దం పడుతోందని ధ్వజమెత్తారు. తేమశాతం, కపాస్ మొబైల్ యాప్ రిజిస్ట్రేషన్, మిల్లుల గ్రేడింగ్ అంటూ కుంటి సాకులతో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పత్తి కొనుగోలు నిరాకరిస్తుంటే, దానికి జిన్నింగ్ మిల్లుల అవినీతి తోడై రైతన్న నడ్డి విరుస్తున్నాయని చెప్పారు. మద్దతు ధర దొరకక, మధ్య దళారులకు తెగనమ్ముకుని రైతులు నష్టాల పాలవుతున్నారని తెలిపారు. రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు, కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు వెంటనే పత్తి కొనుగోలుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు

# తొలుత పంచాయతీలకు ఎన్నికలు..

**బీసీలకు పార్టీ పరంగా 42 శాతం సీట్లు**

**డిసెంబరులోనే ఎన్నికలు పూర్తి చేసే యోచన**

**సుప్రీం సూచనలు, హైకోర్టు తీర్పు, 3 వేల కోట్లు మురిగిపోయే ప్రమాదం.. వీటి వల్లే నిర్ణయం**

**కోర్టుల నుంచి స్పష్టత వచ్చాకే ప్రాదేశిక ఎన్నికలు**

**పాఠ్యపుస్తకాల్లో 'జయజయహే తెలంగాణ'**

**అందెశ్రీ కుమారుడికి అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టు**

**గిగ్ వర్కర్ల సంక్షేమం, భద్రత బిల్లుకు ఆమోదం**

**8, 9న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'**

**క్యాబినెట్ భేటీలో నిర్ణయాలు.. సుదీర్ఘంగా భేటీ**

**ఇద్దరి కన్నా ఎక్కువ సంతానం ఉన్నా పోటీకి అర్హులే.. గెజిట్ నోటిఫికేషన్ విడుదల**

**హైదరాబాద్, నవంబరు 17:** సుదీర్ఘకాలంగా సందిగ్ధంగా మారిన స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభుత్వం పూర్తి స్పష్టతనిచ్చింది. ఈ ఎన్నికల ప్రక్రియను త్వరగా చేపట్టాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. అయితే గతంలో నిర్ణయించినట్లు ముందుగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు కాకుండా.. గ్రామ పంచాయతీ ఎన్నికలను తొలుత నిర్వహించాలని తీర్మానించింది. రాష్ట్రంలోని స్థానిక సంస్థలకు రూ.3 వేల కోట్ల వరకు 15వ ఆర్థిక సంఘం నిధులు రావాల్సి ఉంది. వచ్చే ఏడాది మార్చిలోపు ఈ నిధులు మురిగిపోయే పరిస్థితి నెలకొంది. అందుకే అప్పటిలోగానే పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించి, పాలక వర్గాలను ఏర్పాటు చేయడం ద్వారా ఆ నిధులను రాబట్టాలని నిర్ణయించింది. ఈ దృష్ట్యా పంచాయతీ ఎన్నికలను డిసెంబరు లోపే నిర్వహించాలన్న నిర్ణయానికి వచ్చింది. సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. సాయంత్రం 4 గంటలకు ప్రారంభమైన సమావేశం 5 గంటలకు పైగా సుదీర్ఘంగా కొనసాగింది. ఈ సందర్భంగా పలు కీలక అంశాలకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, అంతకుముందు మంత్రి వివేక్ వెంకటస్వామి మీడియాకు వెల్లడించారు. రాష్ట్రంలో అన్ని వర్గాల రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదన్న సుప్రీంకోర్టు ఆదేశాలు, రిజర్వేషన్లపై హైకోర్టు నుంచి వచ్చిన ప్రభుత్వ వ్యతిరేక తీర్పు నేపథ్యంలో బీసీలకు పార్టీ పరంగా 42 శాతం సీట్లు కేటాయించాలని మంత్రివర్గం నిర్ణయించిందని మంత్రి పొంగులేటి తెలిపారు. గ్రామాల్లో పాలన వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమవుతున్న నేపథ్యంలో వీలైనంత తొందరగా పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయం తీసుకుందన్నారు. 15వ ఆర్థిక సంఘం కాలపరిమితి 2026 మార్చి 31తో ముగియనుందని, ఆలోగా పంచాయతీ ఎన్నికలు పూర్తి చేయకపోతే గ్రామాలకు రావాల్సిన నిధులు దాదాపు రూ.3 వేల కోట్లు రాకుండా పోతాయని అన్నారు. అందుకే ఈ డిసెంబరులోనే ఎన్నికలు పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేయాలని మంత్రివర్గం అధికారులను ఆదేశించిందన్నారు. ఇప్పటికే హైకోర్టు ఇచ్చిన తీర్పు, అన్ని వర్గాల రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదన్న సుప్రీంకోర్టు సూచనల మేరకు ఎన్నికలకు వెళ్లాల్సి ఉందన్నారు. ప్రభుత్వం నియమించిన డెడికేటెడ్ కమిషన్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించవచ్చంటూ సిఫారసు చేసిందని, దాని ఆధారంగానే ఎన్నికల ప్రక్రియ కూడా మొదలైందని తెలిపారు. అయితే కోర్టు కేసులతో ఈ ప్రక్రియ అర్ధాంతరంగా నిలిచిపోయిందన్నారు. ఇప్పుడు ఎన్నికలకు వెళ్లాలంటే 50 శాతం మించకుండా రిజర్వేషన్లను అమలు చేయాల్సి ఉంటుందని, అందుకే మరోసారి డెడికేటెడ్ కమిషన్ నుంచి వివరాలు తెప్పించుకోవాల్సి ఉంటుందని చెప్పారు. గ్రామ పంచాయతీ సర్పంచి, వార్డు సభ్యుల రిజర్వేషన్ల సంఖ్యపై డెడికేటెడ్ కమిషన్ నుంచి నివేదిక కోరాలని క్యాబినెట్ తీర్మానం చేసిందన్నారు. వారం రోజుల్లో ఈ ప్రక్రియను పూర్తి చేసి, క్యాబినెట్ ఆమోదం పొందాలని సూచించిందని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై కోర్టు తీర్పులు కొలిక్కి వచ్చాకే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపై తదుపరి నిర్ణయం తీసుకోవాలని క్యాబినెట్ నిర్ణయించిందన్నారు. రాష్ట్రంలోని గిగ్, ప్లాట్‌ఫామ్ కార్మికుల సంక్షేమం, భద్రత కోసం తెలంగాణ ప్లాట్‌ఫామ్ బేస్డ్ గిగ్ వర్కర్స్ (రిజిస్ట్రేషన్, సోషల్ సెక్యూరిటీ అండ్ వెల్ఫేర్) యాక్ట్-2025 బిల్లును మంత్రివర్గం ఆమోదించింది. రాష్ట్రంలో దాదాపు 4 లక్షల మంది గిగ్ వర్కర్లు, ప్లాట్‌ఫామ్ బేస్డ్ వర్కర్లు ఉన్నారు. మొబిలిటీ, ఫుడ్ డెలివరీ బాయ్స్, ఈ-కామర్స్, లాజిస్టిక్స్ తదితర రంగాల్లో గిగ్ వర్కర్లు, ఇళ్లలో పనివాళ్లు కలిపి తెలంగాణలో సుమారు 4 లక్షల మంది పని చేస్తున్నారు. వీరికి ఎలాంటి సెలవులు లేకపోగా రోజుకు 10 నుంచి 12 గంటలు పని చేయాల్సి వస్తోంది. ఈ గిగ్ వర్కర్లకు ఉద్యోగ భద్రత, బీమా సౌకర్యం, వేతనాల చెల్లింపుల విషయంలో స్పష్టమైన విధానాలు లేవు. గిగ్ వర్కర్ల సంక్షేమం, భద్రతకు ప్రత్యేక చట్టం తీసుకువస్తామని ఎన్నికల మేనిఫెస్టోలోనే కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. వారితో పలుమార్లు సంప్రదింపులు జరిపి గిగ్ వర్కర్ల సంక్షేమానికి ఈ బిల్లును తీసుకొచ్చింది. త్వరలోనే బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి, చట్టం రూపంలో తెస్తామని కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి జి.వివేక్ వెంకటస్వామి తెలిపారు. కొత్త చట్టం ద్వారా గిగ్ వర్కర్లకు చట్టబద్ధమైన గుర్తింపు, సామాజిక భద్రత లభిస్తాయి. వీరందరి సంక్షేమానికి ప్రత్యేకంగా బోర్డును ఏర్పాటు చేసి హక్కులకు రక్షణ కల్పిస్తుంది. గిగ్ వర్కర్లు రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుంది. వారికి చట్టబద్ధంగా లభించాల్సిన అన్ని అంశాలకు ప్రభుత్వం బాధ్యత వహిస్తుంది. క్యాబినెట్ భేటీ ఇతర నిర్ణయాలుఎస్సారెస్పీ ఫేజ్-2 మెయిన్ కెనాల్‌కు మాజీ మంత్రి దివంగత రాంరెడ్డి దామోదర్‌రెడ్డి పేరు పెట్టేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) లోపల ఉన్న ఇండస్ట్రియల్ ల్యాండ్‌ను మల్టీ యూజ్ జోన్స్‌గా మార్చేందుకు రూపొందించిన 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్ఫర్మేషన్ పాలసీ(హెచ్ఐఎల్‌టీపీ)'ని క్యాబినెట్ ఆమోదించింది. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా డిసెంబరు 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'ను నిర్వహించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రెండేళ్లలో ప్రజా ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, సాధించిన విజయాలను గ్లోబల్ సమ్మిట్ వేదికగా 8న ప్రజలకు వివరించే కార్యక్రమాలు ఉంటాయి. 9న 'తెలంగాణ రైజింగ్-2047' విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించాలని క్యాబినెట్ నిర్ణయించింది. అందెశ్రీ రచించిన రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ'ను ప్రతి పాఠ్యపుస్తకంలో మొదటి పేజీలో ప్రచురించాలని క్యాబినెట్ నిర్ణయించిందని మంత్రి పొంగులేటి తెలిపారు. అందెశ్రీ ఇటీవలే కానరాని లోకాలకు వెళ్లారని, ఆ కుటుంబానికి ఈ రాష్ట్రం, ప్రభుత్వం, ప్రజలు రుణపడి ఉన్నారని చెప్పారు. అందుకే అందెశ్రీ కుమారుడు దత్తసాయికి డిగ్రీ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయించామన్నారు. అంతేకాకుండా.. తెలంగాణ ఉద్యమంలో అందెశ్రీ పాత్రను భావి తరాలకు తెలియజేసేలా రాష్ట్రంలో అందెశ్రీ స్మృతివనం ఏర్పాటుకు క్యాబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇకపై ఇద్దరి కంటే ఎక్కువ సంతానం కలిగిన వారు కూడా పోటీ చేయవచ్చు. ఇందుకు అనుమతిస్తూ రాష్ట్రప్రభుత్వం సోమవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. కుటుంబ నియంత్రణ చర్యల్లో భాగంగా ఇద్దరి కంటే ఎక్కువ సంతానం కలిగిన వ్యక్తులు పంచాయతీరాజ్ సంస్థలు, పురపాలక సంఘాల ఎన్నికల్లో పోటీకి అనర్హులుగా పేర్కొంటూ ఉమ్మడి రాష్ట్రంలో చేసిన చట్టం 1995 మే 31 నుంచి అమల్లో ఉంది. అయితే ఈ నిబంధనను ఎత్తేయాలని అక్టోబరులో జరిగిన మంత్రివర్గ సమావేశంలో తీర్మానించారు.

## నేడు టిటిడి ఆర్జిత సేవా టిక్కెట్లు విడుదల

**ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటేనే లభ్యం**

**తిరుమల,నవంబర్17:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారి ఆర్జిత సేవ టికెట్లను తిరుమల తిరుపతి దేవస్థానం మంగళవారం విడుదల చేయనుంది. ఈ నెల 18న ఉదయం 10 గంటలకు ఆర్జిత సేవలైన సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవల ఫిబ్రవరి కోటా టికెట్లను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచనుంది. ఆసక్తి కలిగిన భక్తులు వీటిని బుక్ చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. ఆర్జిత సేవా టికెట్లను ఎలక్ట్రానిక్ లక్కీడిప్ ద్వారా జారీ చేస్తారు. లక్కీడిప్ రిజిస్ట్రేన్‌కు ఈనెల 20 ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు. టికెట్లు పొందిన భక్తులు నవంబర్ 20 నుంచి 22 మధ్యాహ్నం 12 గంటలలోపు నగదు చెల్లించాల్సి ఉంటుంది. ఇక కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవ, శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవం టికెట్లను ఈ నెల 21న ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు. వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటా విడుదల మధ్యాహ్నం 3 గంటలకు ఉంటుంది. అదేవిధంగా అంగప్రదక్షిణ టోకెన్ల కోటాను 24న ఉదయం 10 గంటలకు, శ్రీవాణి ట్రస్టు బ్రేక్ దర్శనం టికెట్ల కోటాను 11 గంటలకు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు, దివ్యాంగులకు ఉచిత ప్రత్యేక ప్రవేశ దర్శన టోకెన్లను నవంబర్ 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. ప్రత్యేక ప్రవేశదర్శనం రూ.300 టికెట్ల కోటాను నవంబర్ 25న ఉదయం 10 గంటలకు టీటీడీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతారు. తిరుమల, తిరుపతిల్లో అద్దె గదుల బుకింగ్ కోటా మధ్యాహ్నం 3 గంటలకు జారీ అవుతుంది. భక్తుల వెబ్‌సైట్‌లోనే ఆర్జిత సేవలు, సేవా టికెట్లను బుక్ చేసుకోవాలని టీటీడీ వెల్లడించింది.

## సౌదీ ప్రమాద బస్సు ఘటనపై రేవంత్ దిగ్భ్రాంతి

**వెంటనే వివరాలు సేకరించాలని సిఎస్‌కు ఆదేశం**

**కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు వెల్లడి**

**హైదరాబాద్,నవంబర్17:** సౌదీ అరేబియా సోమవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాద ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంపై సీఎం వెంటనే స్పందించారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలుసుకోవాలని రాష్ట్ర సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ శివధర్‌రెడ్డిని ఆదేశించారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. మక్కా నుంచి మదీనా వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని మీడియాలో వార్తలు వచ్చాయని.. ఈ ఘటనలో హైదరాబాద్ వాసులు కూడా ఉన్నారని తెలిసి తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఘటనలో తెలంగాణకు చెందిన వారు ఎంతమంది ఉన్నారో వెంటనే తెలుసుకోవాలని అధికారులను ఆదేశించారు సీఎం. కేంద్ర విదేశాంగ శాఖ, సౌదీ ఎంబస్సి అధికారులతో మాట్లాడాలని అధికారులకు సూచించారు. అవసరమైతే వెంటనే తగిన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో సీఎస్ రామకృష్ణారావు ఢిల్లీలోని రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్‌ను అప్రమత్తం చేశారు. ఈ ప్రమాదంలో తెలంగాణకు చెందిన వారు ఎంతమంది ఉన్నారనే వివరాలు సేకరించి వెంటనే అందించాలని సీఎస్ రామకృష్ణారావు కోరారు. సౌదీలో జరిగిన బస్సు ప్రమాద బాధిత కుటుంబాలకు తగిన సమాచారాన్ని, సహాయ సహకారాలు అందించేందుకు సచివాలయంలో కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్లు ఏర్పాటు చేసినట్లు సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సౌదీ అరేబియా ఘటనకు సంబంధించి పూర్తి వివరాల కోసం 91 79979 59754, ?91 99129 19545 ఈ నెంబర్లలో సంప్రదించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

## సౌదీ ప్రమాద ఘటనపై చంద్రబాబు దిగ్భ్రాంతి

**సంతాపం వ్యక్తం చేసిన పవన్ కళ్యాణ్**





**అమరావతి,నవంబర్17:** సౌదీ అరేబియాలో జరిగిన బస్సు ప్రమాదంపై ఏపీ సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని పేర్కొన్నారు. ఉమ్రా యాత్రకు వెళ్లిన వారు మరణించడం బాధాకరమన్నారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. సౌదీ అరేబియాలో జరిగిన ప్రమాదంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో పలువురు యాత్రికులు మరణించడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ సంతాపం వ్యక్తం చేశారు. మృతులకు నివాళులర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సౌదీ అరేబియాలో విషాద ఘటన చోటుచేసుకుంది. మదీనాకు సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 45 మంది హైదరాబాదీలు మృతిచెందారు. యాత్రికులతో వెళ్తోన్న బస్సు.. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ దుర్ఘటన జరిగింది.

# ఆర్ఆర్ హెడ్ కోచ్‌గా సంగక్కర



ఐపీఎల్ 2026 సీజన్ కోసం ఫ్రాంచైజీలన్నీ పక్కా ప్లానింగ్‌తో సిద్ధమవుతున్నాయి. మెగా ఆక్షన్‌కు ముందే తమ కోచింగ్ స్టాఫ్‌ను సెట్ చేసుకునే పనిలో పడ్డాయి. ఈ క్రమంలో, ఒక టాప్ ఫ్రాంచైజీ పెద్ద సంచలనమే సృష్టించింది. గత సీజన్ (2025)లో ఇండియన్ లెజెండ్‌ను ఎంతో ఆర్భాటంగా హెడ్ కోచ్‌గా తెచ్చుకున్న ఆ టీమ్, ఇప్పుడు ఈ సీజన్‌కు అతన్ని పక్కనపెట్టింది. ఆ ప్లేస్‌లోకి, తమ పాత కోచ్‌నే మళ్లీ వెనక్కి రప్పించింది. రాజస్థాన్ రాయల్స్ (%==%) ఫ్రాంచైజీ సోమవారం పెద్ద ట్విస్ట్ ఇచ్చింది. ఐపీఎల్ 2026 సీజన్‌కు తమ హెడ్ కోచ్‌గా శ్రీలంక లెజెండ్ కుమార సంగక్కర తిరిగి వస్తున్నట్లు ప్రకటించింది. 2025 సీజన్‌లో రాహుల్ ద్రవిడ్ హెడ్ కోచ్‌గా వ్యవహరించగా, ఇప్పుడు ఒక్క సీజన్ తర్వాతే అతన్ని తప్పించి, మళ్లీ పాత కోచ్‌కే బాధ్యతలు అప్పగించారు. సంగక్కర 2021 నుంచి 2024 వరకు హెడ్ కోచ్‌గా పనిచేశాడు. అతని కోచింగ్‌లోనే రాజస్థాన్ 2022లో ఫైనల్ చేరింది, 2024లో ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించింది. ఇప్పుడు మళ్లీ అదే ఫామ్ రిపీట్ చేయాలని టీమ్ భావిస్తోంది.సంగక్కర కేవలం హెడ్ కోచ్‌గానే కాదు, తన పాత రోల్ అయిన 'డైరెక్టర్ ఆఫ్ క్రికెట్'గా కూడా కొనసాగుతాడు. ఈ డ్యూయల్ రోల్‌పై ఫ్రాంచైజీ ఓనర్ మనోజ్ బదాలే క్లారిటీ ఇచ్చారు. "ప్రస్తుత స్టేజ్‌లో జట్టుకు ఏం కావాలో చూశాం. సంగక్కర నాయకత్వం, జట్టుతో అతనికి ఉన్న బాండింగ్, రాయల్స్ కల్చర్ గురించి అతనికున్న లోతైన అవగాహన ఇవన్నీ జట్టుకు సరైన స్థిరత్వాన్ని ఇస్తాయని నమ్మాం," అని అన్నారు. ఒక లీడర్‌గా సంగక్కరపై తమకు పూర్తి నమ్మకం ఉందని, అతని ప్రశాంతత, తెలివితేటలు జట్టును నెక్స్ట్ ఫేజ్‌కు తీసుకెళ్తాయని బదాలే తెలిపారు. హెడ్ కోచ్ మార్పుతో పాటు, మిగిలిన కోచింగ్ స్టాఫ్‌లో కూడా రాజస్థాన్ రాయల్స్ కీలక మార్పులు చేసింది. విక్రమ్ రాథోడ్‌కు ప్రమోషన్ ఇస్తూ 'లీడ్ అసిస్టెంట్ కోచ్'గా నియమించింది. అయితే, న్యూజిలాండ్ మాజీ పేసర్ షేన్ బాండ్ మాత్రం బౌలింగ్ కోచ్‌గా యథాతథంగా కొనసాగుతాడు. వీరితో పాటు, ట్రెవర్ పెన్నీ అసిస్టెంట్ కోచ్‌గా, సిద్ లహిరి పెర్ఫార్మెన్స్ కోచ్‌గా తిరిగి జట్టులోకి వచ్చారు. మొత్తం మీద, ద్రవిడ్‌ను పక్కనపెట్టి, సంగక్కర లీడర్‌షిప్‌లో 2026 సీజన్‌కు పక్కా ప్లాన్‌తో బరిలోకి దిగాలని రాజస్థాన్ రాయల్స్ గట్టిగా ఫిక్స్ అయినట్లు కనిపిస్తోంది. ఈ కోచింగ్ మార్పు ఇప్పుడు ప్లేయర్లపై పెద్ద ఇంపాక్ట్ చూపించనుంది. రాహుల్ ద్రవిడ్ వచ్చి ఒక్క సీజన్ మాత్రమే అవ్వడంతో, అతను సెట్ చేసుకున్న ప్లాన్స్ అన్నీ పక్కకు వెళ్లినట్లే. ముఖ్యంగా, కొద్ది రోజుల క్రితమే జట్టు కెప్టెన్ సంజూ శాంసన్ టీమ్‌ను వీడిన టైమ్‌లో, ఇప్పుడు కోచ్‌ను కూడా మార్చడం గమనార్హం. జట్టుకు ఒక 'స్ట్రాంగ్' లీడర్‌షిప్ అవసరం. ఇక ఇప్పుడు సంగక్కర రీ ఎంట్రీ కీలకం కానుంది. అతను డైరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గా, హెడ్ కోచ్‌గా రెండు బాధ్యతల్లో ఉండటంతో జట్టు మళ్లీ కొత్తగా సిద్ధమయ్యే అవకాశం ఉంటుంది. మొదటి ట్రోఫీని అందుకున్న రాజస్థాన్ ఇప్పటివరకు మళ్లీ ఫైనల్?లో గెలవలేదు. మరి ఈసారి ఎలాంటి పర్ఫామెన్స్ చూపిస్తారో చూడాలి.

# భారత్ ఛేదించలేకపోయిన స్వల్ప టార్గెట్స్

నగరంలోని ఈడెన్ గార్డెన్స్‌లో భారత్ వర్సెస్ సౌత్ ఆఫ్రికా మొదటి టెస్ట్ మ్యాచ్‌లో ఆతిథ్య జట్టుకు ఓటమి తప్పలేదు. టీమిండియా విజయం సాధించడానికి కేవలం 124 పరుగులు మాత్రమే కావాలి. కానీ స్వల్ప లక్ష్యాన్ని భారత్ ఛేదించలేకపోవడాన్ని అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. సున్నా స్కోరు వద్ద యశస్వి జైస్వాల్, 1 పరుగుల వద్ద కెఎల్ రాహుల్ అవుట్ అయ్యారు. కేవలం ఒక్క పరుగుకే ఓపెనర్లకు కోల్పోయిన భారత్ నాల్గవ వికెట్ 38 స్కోరు వద్ద పడింది. దాంతో ఆశలు కోల్పోయారు. చిన్న టార్గెట్ కూడా కొండంతలా అనిపించింది. భారత్ మీద అత్యల్ప స్కోరును డిఫెండ్ చేసుకున్న జట్టు వెస్టిండీస్. టెస్ట్ క్రికెట్‌లో అత్యల్ప పరుగులను కాపాడుకుంటూ గెలిచిన జట్టు ఆస్ట్రేలియా, వారు ఇంగ్లాండ్‌ను 77 పరుగులకు ఆలౌట్ చేశారు. ఈ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ గెలవడానికి కేవలం 85 పరుగులు చేయాల్సి ఉంది, అయితే ఈ మ్యాచ్ చాలా సంవత్సరాల క్రితం 1882లో జరిగింది. భారత్‌పై అత్యల్ప స్కోరును కాపాడుకుంటూ గెలిచిన జట్టు వెస్టిండీస్. 1997లో కరీబియన్ జట్టు భారత్‌ను 81 పరుగులకు ఆలౌట్ చేసింది. ఈ మ్యాచ్‌లో లక్ష్యం 120 పరుగులు కాగా, ఇండియా ఈ మ్యాచ్‌లో 38 పరుగుల తేడాతో ఓడిపోయింది. మార్చి 27–31, 1997న జరిగిన ఆ మ్యాచ్‌లో సచిన్ టెండూల్కర్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 4 పరుగులు మాత్రమే చేశాడు. వివిఎస్ లక్ష్మణ్ మాత్రమే రెండంకెల స్కోరును సాధించాడు. లక్ష్మణ్ 19 పరుగులు చేయగా, సౌరవ్ గంగూలీ (8), అజారుద్దీన్ (9), ద్రవిడ్ (2), నవజ్యోత్ సింగ్ సిద్ధూ (3) తక్కువ స్కోరుకే అవుట్ అయ్యారు.భారత్ వర్సెస్ సౌత్ ఆఫ్రికా మొదటి టెస్ట్‌లో సౌత్ ఆఫ్రికా



మొదటి ఇన్నింగ్స్‌లో 159 పరుగులు చేయగా.. ఇండియా మొదటి ఇన్నింగ్స్‌లో 189 పరుగులు చేసింది. 30 పరుగులు ఆధిక్యం సాధించింది. సౌత్ ఆఫ్రికా రెండో ఇన్నింగ్స్ 153 పరుగులకు ఆలౌటైంది. దాంతో భారత్ గెలవడానికి కేవలం 124 పరుగులు కావాలి. టీమిండియా విజయం నల్లేరుపై నడకే అని అంతా అనుకున్నారు. కానీ ఈడెన్ గార్డెన్స్ పిచ్ బౌలర్లకు బాగా సహకరిచింది. ముఖ్యంగా స్పిన్నర్లు చెలరేగిపోయారు. తొలి ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు తీసిన రెండో ఇన్నింగ్స్ లోనూ 4 వికెట్లు తీసి భారత్ నడ్డి విరిచాడు. దాంతో స్వల్ప టార్గెట్ చేధించలేక భారత్ 93 పరుగులకే ఆలౌట్ అయింది.

# ఐపీఎల్ కెప్టెన్సీ వద్దంటున్నా స్టార్ క్రికెటర్ కేఎల్ రాహుల్..

భారత వికెట్ కీపర్–బ్యాటర్ కేఎల్ రాహుల్ ఐపీఎల్ కెప్టెన్సీపై ఆటగాళ్లు ఎదుర్కొనే ఒత్తిడి గురించి ఇటీవల సంచలన విషయాలను వెల్లడించారు.అంతర్జాతీయ క్రికెట్‌తో పోలిస్తే ఐపీఎల్‌లో కెప్టెన్సీ ఒత్తిడి చాలా ఎక్కువగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. 33 ఏళ్ల కేఎల్ రాహుల్ గతంలో లక్నో సూపర్ జెయింట్స్ జట్టుకు సారథ్యం వహించిన సమయంలో వివాదాస్పదంగా మారారు. ముఖ్యంగా 2024 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై భారీ ఓటమి తర్వాత ఫ్రాంచైజీ యజమాని సంజీవ్ గోయెంకాతో మైదానంలోనే వాదనకు దిగిన ఘటన తీవ్ర చర్చనీయాంశమైంది. 2024 సీజన్ తర్వాత రాహుల్ లక్నో నుంచి వైదొలగడం గమనార్హం.'హ్యూమన్స్ ఆఫ్ బాంబే' కోసం జతిన్ సప్రూతో మాట్లాడుతూ.. ఐపీఎల్ కెప్టెన్లు నిరంతరం విపరీతమైన ఒత్తిడిలో ఉంటారని కేఎల్ రాహుల్ వెల్లడించారు. క్రీడా నేపథ్యం లేని యజమానుల స్థాయిలోనూ నిర్ణయాలను వివరించాల్సి రావడం చాలా కష్టమని ఆయన అన్నారు."ఐపీఎల్‌లో కెప్టెన్‌గా నాకు కష్టంగా అనిపించింది ఏంటంటే... మీటింగ్స్, రివ్యూలు చాలా ఎక్కువ అవసరం అవుతాయి, అంతేకాకుండా యజమానుల స్థాయిలో కూడా నిర్ణయాలకు వివరణ ఇవ్వాల్సి రావడం." గురించి కేఎల్ రాహుల్ మాట్లాడారు. "ఐపీఎల్ ముగిసే సమయానికి 10 నెలల అంతర్జాతీయ క్రికెట్ ఆడిన తర్వాత కంటే కూడా నేను మానసికంగా, శారీరకంగా ఎక్కువగా అలసిపోయాను అని గ్రహించాను," అని రాహుల్ పేర్కొన్నారు.ఐపీఎల్‌లో తరచుగా ఎదురయ్యే ప్రశ్నల గురించి కేఎల్ రాహుల్ వివరిస్తూ క్రీడా నేపథ్యం లేని వ్యక్తులకు వివరించడం కష్టమని



తెలిపారు."కోచ్‌లు, కెప్టెన్లను నిరంతరం చాలా ప్రశ్నలు అడుగుతారు. ఒక దశ దాటాక అది విచారణలా అనిపిస్తుంది– 'ఎందుకు ఈ మార్పు చేశారు? అతన్ని ఎందుకు ఆడిస్తున్నారు? మన బౌలర్లు ఎందుకు స్పిన్ చేయించలేకపోతున్నారు? ప్రత్యర్థి 200 పరుగులు చేస్తే మనం 120 కూడా ఎందుకు చేయలేకపోయాం?' లాంటి ప్రశ్నలు వస్తాయి." అని అన్నారు.అంతర్జాతీయ క్రికెట్‌లో ఇలాంటి ఒత్తిడి ఉండదని కేఎల్ రాహుల్ వివరించారు. ఎందుకంటే అక్కడ కోచ్‌లు, సెలెక్టర్లకు ఆట సూక్ష్మ నైపుణ్యాలు తెలుసన్నారు. "సంవత్సరం పొడవునా మమ్మల్ని ఈ ప్రశ్నలు అడగరు, ఎందుకంటే కోచ్‌లకు ఏమి జరుగుతుందో తెలుసు. మీరు కేవలం కోచ్‌లకు,సెలెక్టర్లకు మాత్రమే జవాబు చెప్పాలి. వారంతా క్రికెట్ ఆడిన వారే, ఆటను అర్థం చేసుకుంటారు" అని రాహుల్ అన్నారు. కేఎల్ రాహుల్ చివరిగా ఒక ముఖ్యమైన విషయాన్ని చెప్పారు: "మీరు ఎన్ని పనులు చేసినా, ఎన్ని బాక్సులను టిక్ చేసినా, క్రీడల్లో ఏదీ విజయాన్ని హామీ ఇవ్వదు. క్రీడా నేపథ్యం లేని వ్యక్తులకు ఇది వివరించడం కష్టం." అని కేఎల్ రాహుల్ స్పష్టం చేశారు.కేఎల్ రాహుల్ లక్నో జట్టు మూడు సీజన్లు కెప్టెన్‌గా వ్యవహరించిన తర్వాత 2025 మెగా వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ (%ఙజ%) రూ. 14 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే అక్కడ అతను కెప్టెన్సీ తీసుకోలేదు. అద్భుతమైన సీజన్ తర్వాత 2026 ఐపీఎల్ వేలానికి ముందు ఢిల్లీ క్యాపిటల్స్ అతన్ని రిటైన్ చేసుకుంది.

# హార్దిక్ రీ-ఎంట్రీ ఇవ్వనున్నడా?

భారత్ వర్సెస్ సౌతాఫ్రికా మధ్య వన్డే సిరీస్ మొదలవ్వడానికి ఇంకో రెండు వారాల కన్నా తక్కువ సమయమే మిగిలి ఉంది. ఈ నేపథ్యంలో బీసీసీఐ త్వరలోనే వన్డే, టీ20 జట్లను ప్రకటించే అవకాశం ఉంది. ఈ సిరీస్ ద్వారా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ చాలా కాలం తర్వాత సొంత గడ్డపై వన్డేలు ఆడబోతుండటంతో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

అయితే ఆస్ట్రేలియా టూర్‌లో గాయపడిన శ్రేయస్ అయ్యర్ ఈ సిరీస్‌కు అందుబాటులో ఉండకపోవచ్చు. ఆయన స్థానంలో ఎవరు వస్తారు, అలాగే స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా, వికెట్ కీపర్ రిషబ్ పంత్ తిరిగి జట్టులోకి వస్తారా అనే అంశాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.చాలా రోజుల తర్వాత హార్దిక్ పాండ్యా, రిషబ్ పంత్ వంటి కీలక ఆటగాళ్లు జట్టులోకి తిరిగి వచ్చే అవకాశం ఉంది. గాయం కారణంగా ఆస్ట్రేలియా పర్యటనకు దూరమైన హార్దిక్ పాండ్యా ఇప్పుడు పూర్తిగా కోలుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. కాబట్టి సౌతాఫ్రికా సిరీస్‌లో వన్డే, టీ20 ఫార్మాట్‌లలో ఆయన తిరిగి జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. ఇంగ్లాండ్ టూర్‌లో గాయపడి, టెస్ట్ క్రికెట్‌లోకి రీ-ఎంట్రీ ఇచ్చిన రిషబ్ పంత్.. వన్డే జట్టులో కూడా చోటు దక్కించుకోవచ్చు. భారత వన్డే జట్టులో ఇన్నింగ్స్‌ను రోహిత్ శర్మ, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ప్రారంభిస్తారు. గిల్ సౌతాఫ్రికా టెస్టుకు గాయపడ్డా, వన్డే సిరీస్‌కు అందుబాటులో ఉండే అవకాశం ఉంది. విరాట్ కోహ్లీ మూడో స్థానంలో ఆడతారు. నాలుగో స్థానంలో ఆడే శ్రేయస్ అయ్యర్ గాయం కారణంగా దూరమవ్వడంతో ఆయన స్థానంలో ఎవరు వస్తారనేది ఆసక్తికరం. నాలుగో స్థానానికి వికెట్ కీపర్ రిషబ్ పంత్ మంచి ఎంపికగా మారే అవకాశం ఉంది.జస్ప్రీత్ బుమ్రా సౌతాఫ్రికా టెస్ట్ సిరీస్‌లో ఆడుతున్నందున, ఆయన వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ కోసం వన్డే సిరీస్‌కు విశ్రాంతి తీసుకుని టీ20 సిరీస్‌లో తిరిగి వచ్చే అవకాశం ఉంది. భారత్, సౌతాఫ్రికా జట్ల మధ్య జరగనున్న వన్డే సిరీస్ నవంబర్ 30న ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లోని మొదటి వన్డే నవంబర్ 30న మధ్యాహ్నం 1:30 గంటలకు రాంచీలో జరగనుంది. ఆ తర్వాత రెండో వన్డే మ్యాచ్ డిసెంబర్ 3న అదే సమయానికి అంటే మధ్యాహ్నం 1:30 గంటలకు రాయ్‌పూర్ వేదికగా జరుగుతుంది. ఇక సిరీస్‌లో చివరిదైన మూడో వన్డే డిసెంబర్ 6న మధ్యాహ్నం 1:30 గంటలకు విశాఖపట్నంలో జరగనుంది. మూడు మ్యాచ్‌లూ మధ్యాహ్నం 1:30 గంటలకే మొదలవుతాయి.

# గువాహటి టెస్ట్‌కు టీమిండియా కసరత్తు



కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో సౌతాఫ్రికా చేతిలో తొలి టెస్ట్ మ్యాచ్ ఓడిపోయిన భారత క్రికెట్ జట్టు, ఇప్పుడు రెండో టెస్ట్ కోసం తీసుకుంటున్న నిర్ణయం నిజంగా ఆశ్చర్యకరం. ఈ నిర్ణయం వల్ల గువాహటిలో జరగబోయే చివరి టెస్ట్‌లో కూడా టీమిండియా ఓడిపోయే ప్రమాదం ఉందని క్రికెట్ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నివేదికల ప్రకారం భారత జట్టు సాధారణంగా మ్యాచ్ ముగిసిన వెంటనే తదుపరి వేదికకు వెళ్తుంది. కానీ ఈసారి కోల్‌కతాలో ఓడిపోయిన తర్వాత కూడా టీమిండియా అక్కడే ఉండిపోయింది. మంగళవారం రోజు ఈడెన్ గార్డెన్స్‌లోనే ప్రాక్టీస్ చేయాలని జట్టు నిర్ణయించుకుంది. జట్టు కోల్‌కతాలో ప్రాక్టీస్ చేయాలని నిర్ణయించడం చూస్తుంటే, గువాహటిలో కూడా కోల్‌కతా పిచ్‌లాంటిదే తయారు చేయాలని మేనేజ్‌మెంట్ ప్లాన్ చేస్తున్నట్లు అనుమానాలు వస్తున్నాయి. కోల్‌కతాలో స్పిన్‌కు అనుకూలించిన పిచ్‌పై భారత బ్యాట్స్‌మెన్ ఘోరంగా విఫలమయ్యారు. అయినా సరే, గువాహటిలో కూడా స్పిన్ ఫ్రెండ్లీ పిచ్‌నే తయారు చేయాలని టీమిండియా మొగ్గు చూపుతుండటం ఆందోళన కలిగిస్తోంది. గువాహటిలో భారత్–సౌతాఫ్రికా మధ్య రెండో, చివరి టెస్ట్ మ్యాచ్ నవంబర్ 22 నుంచి ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లో కూడా స్పిన్‌కు అనుకూలించే వికెట్‌ను తయారు చేస్తే, భారత బ్యాట్స్‌మెన్‌కు మళ్లీ కష్టాలు తప్పకపోవచ్చు. గతంలో న్యూజిలాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో భారత్ 0–3 తేడాతో ఓడిపోయింది. వెస్టిండీస్‌పై గెలిచినా, వారికి నాణ్యమైన స్పిన్నర్లు లేరు. కానీ ఇప్పుడు సౌతాఫ్రికా జట్టులోని స్పిన్నర్లు భారత బ్యాట్స్‌మెన్‌ను బాగా ఇబ్బంది పెడుతున్నారు. ఇలాంటి సమయంలో కూడా పిచ్ స్వభావాన్ని మార్చకుండా స్పిన్ పిచ్‌పైనే ఆధారపడాలని అనుకోవడం క్లీన్ స్వీప్ ప్రమాదాన్ని కొనితెచ్చుకున్నట్లేనని విమర్శలు వినిపిస్తున్నాయి. టీమిండియాకు మరో ముఖ్యమైన ఆందోళన ఏమిటంటే రెగ్యులర్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రెండో టెస్ట్‌కు అందుబాటులో ఉండకపోవడం. తొలి టెస్ట్ సమయంలో ఆయన మెడకు గాయం కావడంతో ఐసీయూలో కూడా చికిత్స తీసుకున్నారు. దీంతో గువాహటి టెస్ట్‌లో గిల్ ఆడటం కష్టమే అని తెలుస్తోంది. ఒకవేళ గిల్ ఆడకపోతే అతని స్థానంలో యువ ఆటగాళ్లు సాయి సుదర్శన్ లేదా దేవదత్ పడిక్కల్‌లో ఒకరికి తుది జట్టులో అవకాశం దక్కే ఛాన్స్ ఉంది. కెప్టెన్ లేకపోవడం, పైగా పిచ్ విషయంలో రిస్క్ తీసుకోవడం.. ఇవన్నీ కలిపి గువాహటి టెస్ట్ ఫలితాన్ని ఎలా ప్రభావితం చేస్తాయో చూడాలి.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

## శ్రీ ధర్మా శాస్త్ర దేవాలయంలో మండల కాల ఉత్సవ పూజా కార్యక్రమాలు

**కేసముద్రం,నవంబర్ 17,తొవ్వ:**




కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ఉప్పరపల్లి రోడ్డులో గల శ్రీ ధర్మశాస్త్ర దేవాలయంలో సోమవారం మండల కాల ఉత్సవాల పూజా కార్యక్రమాల లో భాగంగా ఈరోజు ఉదయం 7 గంటలకు కుడిఎట్టం తో (ధ్వజారోహణం) ప్రారంభమైనవి అదేవిధంగా మధ్యాహ్నం మండల కాల అన్నప్రసాద వితరణ కార్యక్రమం కూడా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాలు వచ్చే నెల 27 వరకు కొనసాగుతాయని,దీనిలో భాగంగా డిసెంబర్ 7న నగర సంకీర్తన, పంబ ఆరాట్టు మహా అన్నదాన కార్యక్రమం అదే రోజు సాయంత్రం 7 గంటలకు మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించబడుతుంది. డిసెంబర్ 24న ప్రత్యేక నైవేద్యశుద్ధి భింబశుద్ధి ఆలయ శుద్ధి జరుగుతుంది. డిసెంబర్ 25 న ఉదయం 7 గంటలకు మహా మృత్యుంజయ హెూమం,మహా సుదర్శన హెూమం మహా కుబేర హెూమం,జరుగుతాయి. డిసెంబర్ 26 మహా గణపతి హెూమం ,అష్ట కలశపూజ, వాస్తుబలి ,వాస్తు పూజ సాయంత్రంలలితా సహస్రనామ పారాయణము, డిసెంబర్ 27న ఉదయం 8గంటలకు సహస్ర కలశాభిషేకం సాయంత్రం ఏడు గంటల 30 నిమిషాలకు మహా పడిపూజ హకార్యక్రమం అనంతరం అగ్ని గుండాల కార్యక్రమం ,మండల పూజ ఉత్సవాల ముగింపు కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ జి. వివేక్, కేసముద్రం సిఐ సత్యనారాయణ,ఎస్ఐ నరేష్,అల్లం నాగేశ్వరరావు,మర్రి నారాయణరావు, ఊకంటి యాకూబ్ రెడ్డి, జాటోత్ హరీష్ నాయక్, రావుల మురళి , గుగులోత్ వీరు నాయక్,ఆలయ కమిటీ బాధ్యులు వోలం చంద్రశేఖర్,పోలేపల్లి యాకుబ్ రెడ్డి, బోగోజునాగేశ్వర చారి, గురు స్వాములు తరాల సంపత్,వేముల వెంకటేశ్వర రెడ్డి,రుద్ర శ్రీకాంత్,మాసాడి శీను, అనుమాండ్ల వేణుగోపాల్ రెడ్డి,మేకల సురేష్ కదిర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మునిపంపుల- పల్లివాడ గ్రామాలకు గ్రామ పాలనాధికారి (జిపిఓ)ను కేటాయించాలి

### సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం

**యాదాద్రి జిల్లా :రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: నవంబర్ 17**




మునిపంపుల,పల్లివాడ గ్రామాలకు గ్రామ పాలనాధికారి (జిపిఓ )ను కేటాయించి ప్రజల సమస్యను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యుడు కల్లూరి నగేష్ ప్రభుత్వ యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ లాల్ బహదూర్ కు వినతి పత్రం అందజేశారు .అనంతర వారు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు నెలకొంటున్న సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు క్షేత్రస్థాయిలో పరిపాలన అందించేందుకు ఇటీవల ప్రభుత్వం నియమించిన గ్రామ పాలనాధికారులు(జిపివో) లను మండలంలో అన్ని గ్రామాలకు కేటాయించి ఈ రెండు గ్రామాలకు కేటాయించకపోవడంతో వివిధ ధ్రువీకరణ పత్రాలు,రెవిన్యూ సమస్యలు పరిశీలన చేసేవారు లేక ప్రజల స్థానిక తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుందని, ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. మండలంలో అన్ని గ్రామాలకు జిపిఓలను కేటాయించి ఈ గ్రామాలకు కేటాయించకపోవడం సరికాదని వెంటనే ప్రభుత్వం స్పందించి మునిపంపుల-పల్లివాడ గ్రామాలకు గ్రామ పరిపాలన అధికారులను కేటాయించి ప్రజల సమస్యను పరిష్కారం చేయాలని అన్నారు. లేనిపక్షంలో గ్రామాల ప్రజలతోటి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు తొలుపునూరి శ్రీనివాస్,గ్రామ శాఖ నాయకత్వం మేడి ముకుంద, బూడిద మధు, తుర్కపల్లి నరేష్, బూడిద గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## జీవన గమనాన్ని మార్చుతున్న పౌర గ్రంథాలయాలు

### కవి, రచయిత, రిటైర్ జిల్లా సహకార అధికారి సయ్యద్ ఖుర్షిద్:

**తొవ్వ ,ప్రతినిధి , నవంబర్ 17:**



జీవన గమనాన్ని మార్చుతున్న పౌర గ్రంథాలయాలు అని విశ్రాంత జిల్లా సహకార అధికారి సయ్యద్ ఖుర్షిద్ అన్నారు . 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఈరోజు మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో "గ్రంథాలయాల ఆవశ్యకత "అనే అంశం మీద సెమినార్ , కవి సమ్మేళనం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కవి ,రచయిత రిటైర్ జిల్లా సహకార అధికారి సయ్యద్ ఖుర్షిద్ మాట్లాడుతూ ఒక పుస్తకం ఒక వ్యక్తి జీవితాన్ని మారిస్తే, ఒక గ్రంథాలయం ఒక తరాన్ని ప్రభావితం చేస్తుంది .అంతేకాదు, మానవుని విలక్షణమైన మేధా సంపద ప్రతిభావంతుల ప్రజ్ఞా పాండిత్యాలు అంతరించిపోకుండా కాపాడుతు ,జీవన గమనాన్ని మార్చుతున్న పౌర గ్రంథాలయాలు అని అన్నారు. వివేకార్జన కొరకు, విజ్ఞాన తృష్ణతో జ్ఞానపిపాసతో మేధావులే కాకుండా సామాన్యులు కూడా నిత్యం ఎందరో గ్రంథాలయంలో అడుగు పెడుతున్నారు. కావున పౌర గ్రంథాలయాలుకుంటుపడితే ప్రజాస్వామ్యం పౌరులు దీర్ఘకాలం లో తగిన మూల్యం చెల్లించవలసి ఉంటుంది. కాబట్టి గ్రంథాలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది అంటూ, గ్రంథాలయ నిర్వాహకులతో పాటు గ్రంథాలయ పాఠకులకు కూడా ఎవరికి వారే గ్రంథాలయం తమ సొంత ఆస్తి వలె భావించి గ్రంథాలయాన్ని శ్రద్ధగా చూడాలి. గ్రంథాలయంలో చదువుకునే తోటి పాఠకులకు బాధ కలిగించకుండా గ్రంథాలయాన్ని సవ్యంగా వినియోగించు కొనుటకు అలవాటు పడాలి. గ్రంథాలయంలోని ప్రతి పుస్తకాన్ని ,ప్రతి వస్తువును, కాపాడుకుంటూ, నిలబెట్టుకొనుట అందరూ తమ కర్తవ్యంగా భావించాలి . అంతేకాదు ప్రజాస్వామ్యానికి విద్య పౌర గ్రంథాలయాలు రెండు కళ్ళ వంటివి ఈ రెండిట్లో ఏది లేకపోయినా కష్టమే, ఏది క్షీణించిన నష్టమే అని అన్నారు. అనంతరం గ్రంథాలయ పాఠకులకు కవి సమ్మేళనం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో రిటైర్ లైబ్రేరియన్ గూడ నరేందర్, సీనియర్ పాఠకులు టీవీ రామ నరసయ్య, గ్రంథ పాలకులు జి విజేందర్, సిహెచ్ రవి ,రుద్రారపు వీరేందర్ ,బి భూలక్ష్మి ,బి యాదమ్మ గ్రంథాలయ పాఠకులు ఉపేందర్ రెడ్డి, శారద, కవిత ,ప్రసన్న తదితరులు పాల్గొన్నారు

## భారతమాత సాహస పుత్రుడు లాలా లజపతిరాయ్.

### -పెద్దినేని వెంకటేశ్వరరావు.

**బయ్యారం,తోవ్వ,నవంబర్ 17.:**



ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు దివంగత లాలా లజపతి రాయ్ వర్ధంతి సందర్భంగా పెద్దినేని వెంకటేశ్వరావు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరావు మాట్లాడుతు లాలా లజపతి రాయ్ దేశానికి చేసిన సేవలు ప్రజలందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. భరతమాత సాహస పుత్రుడు,పంజాబ్ కేసరి లాలా లజపత్ రాయ్ వర్ధంతి సందర్బంగా ఆయనను స్మరించున్నారు. దేశ స్వాతంత్ర్య కోసం ఆయన చేసిన త్యాగాలు ఎప్పటికీ దేశ ప్రజలకు స్ఫూర్తిగా నిలుస్తాయని పెద్దినేని గుర్తుచేసుకున్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, సబ్ సెంటర్ ఆకస్మికంగా తనిఖీ చేసిన డిప్యూటీ డిఎంహెచ్ లో డాక్టర్. ప్రకాష్.

**ఖానాపూర్, నవంబర్ 17, తోవ్వ న్యూస్:**






ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని,మంగళ వారి పేట సబ్ సెంటర్ నిడిప్యూటీ డిప్యూటీ డి ఎం హెచ్ వొ డాక్టర్ ప్రకాష్ సందర్శించారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సబ్ సెంటర్లలోఅమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాల వివరాలనుఅడిగితెలుసుకున్నారు .మాతా శిశు సంరక్షణ , గర్భిణీ స్త్రీల నమోదు ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ, వ్యాధి నిరోధక టీకాలు ఎన్ సి డి స్క్రీనింగ్ గురించి అడిగి తెలుసుకున్నారు. పలు సూచనలు ఇచ్చారు .ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోమాట్లాడుతూ జాతీయ ఆరోగ్య కార్యక్రమమైన సన్స్అనేప్రోగ్రాంగురించివివరించడం జరిగింది. సామాజిక అవగాహనమరియునిమోనియాను విజయవంతంగా తటస్థీకరించేచర్యభారతదేశంలో ఐదేళ్ల లోపు పిల్లలలో నిమోనియా వల్ల కలిగే అనారోగ్యం మరణాలను తగ్గించడానికి కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోతెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమం ప్రచారం ద్వారా నిమోనియా లక్షణాలు నివారణ చర్యలు, టీకాలు, ,శీఘ్రచికిత్స,అవసరం పై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు .

చలి తీవ్రత కి నిమోనియా వలన ఐదేళ్లలోపు పిల్లల కు తగ్గించడం .ప్రధాన అంశాలుపిల్లల ఆరోగ్యం పోషణ మరియుటీకాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం, నిమోనియాను ముందుగానే గుర్తించడం సరైన సమయంలో చికిత్స అందించడం, తల్లులకు ప్రత్యేక శిశు పాలన పద్ధతులు, విటమిన్ ఏ సప్లిమెంటేషన్ పరిశుభ్రత అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని ప్రతి సంవత్సరం నవంబర్ 12 నుండి ఫిబ్రవరి చివరి వరకు ఈ ప్రచారం కొనసాగుతుందిఅనితెలిపారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జ్యోతి మాట్లాడుతూచలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున పిల్లలకు వెచ్చని దుస్తులు నిండుగా ధరించేలా రూమ్ కూడా వెచ్చగా ఉండేలా చలితగలకుండాచూసుకోవాలని ,వ్యాధి నిరోధక టీకాలు సక్రమంగా వేయించాలని కోరారు,ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య హెల్త్ సూపర్వైజర్ లుదామోదర్ రెడ్డి, దేవిక ఫార్మసీ ఆఫీసర్ శ్రీనివాస చారి నర్సింగ్ ఆఫీసర్ సబిత హెల్త్ అసిస్టెంట్స్డిశాల భాస్కర్,మోక్షమేరి ,ప్రతిభ ,భార్గవి ఆశా కార్యకర్తలు భవాని, రమా, సునీత సుజాత, రఫీనా తదితరులు పాల్గొన్నార

## రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ లో శ్రీ చైతన్య విద్యార్థి ప్రతిభ.



మహబూబాబాద్,తోవ్వ,నవంబర్ 17.

శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థి దార్ల సూరజ్ వర్ధన్ 69వ స్కూల్ గేమ్స్ లో రాష్ట్రస్థాయి అండర్ 17 ఫుట్ బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచాడని శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ మదార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లా డాన్ బాస్కో అకాడమీలో ఈ నెల 14 నుంచి 16 వరకు జరిగిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఫుట్ బాల్ పోటీల్లో బాలుర విభాగంలో దార్ల సూరజ్ వర్ధన్ పాల్గొని జట్టులో కీలక పాత్ర పోషించాడని తెలిపారు.సూరజ్ వర్ధన్ వరుసగా రెండవసారి ఈ పోటీలలో పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో విద్యార్థి సూరజ్ వర్ధన్ ను, తండ్రి సునీల్ న పిఈటీ యాకయ్య ను శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ శ్రీధర్,డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్ లు ప్రత్యేకంగా అభినందించారు. అకాడమిక్ కోఆర్డినేటర్ జయరాజు,జోనల్ కోఆర్డినేటర్ కృష్ణారావు,ప్రైమరీ- ప్రీ ప్రైమరీ జోనల్ కోఆర్డినేటర్లు పార్వతి, గౌతమి,జోనల్ పిఈటి నాగరాజు విద్యార్థినీ అభినందనలు తెలిపారు.

## తొర్రూరులోని శ్రీ సిరి ప్రైవేట్ హాస్పిటల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్

**తొర్రూరు/మహబూబాబాద్, నవంబర్.17** సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ తొర్రూర్ లోని శ్రీ సిరి హాస్పిటల్ ని తనిఖీ చేసి ఆసుపత్రి ఆవరణ పరిసరాలు పరిశుభ్రం గా లేక పోవడం తో అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి ప్రైవేట్ హాస్పిటల్స్ అన్నీ కూడా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 ప్రకారం, రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, వారు అందించే సేవలకు తీసుకునే రుసుముల ధరల పట్టికను, అందరికీ కనిపించే విధంగా ప్రదర్శించాలని, కన్సల్టింగ్ డాక్టర్స్ పేర్లు ప్రదర్శించాలని, అన్ని అర్హతలు కలిగిన టెక్నీషియన్స్, పారామెడికల్ సిబ్బందిని మాత్రమే నియమించుకోవాలని, వారి వివరాలు జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ ఆఫీస్ కి తెలియచేయాలని, ఒక వేళ డాక్టర్స్ ను మార్చి నట్లయితే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం లో తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కె. ప్రసాద్, స్థానిక వైద్యాధికారులు డాక్టర్ మానస, డాక్టర్ నందన, డిపి ఎంఓ వనకర్ రెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విద్యాసాగర్, కెవి రాజు హెల్త్ ఎడ్యుకేటర్, సూపర్వైజర్ రమేష్

# తోరూర్‌లో ఘనంగా లక్ష దీపోత్సవం

## ముఖ్య అతిథిగా పాల్గొన్న టీపీసీసీ వైస్ ప్రసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**తొవ్వ ,ప్రతినిధి ,నవంబర్ 17:**



తోరూర్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కార్తీకమాసం సందర్భంగా నిర్వహించిన లక్ష దీపోత్సవ కార్యక్రమం ధార్మిక రీతిలో ఘనంగా నిర్వహించారు . ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు..కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దీపోత్సవాన్ని విజయవంతం చేశారు. నిర్వాహకులు ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారిని సాలువతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పెండెం రామానంద్ .



నర్సంపేట, నవంబర్ 17, తోవ్వ న్యూస్:

నర్సంపేట పట్టణంలోని శ్రీ విగ్నేశ్వర ఎఫ్ పి ఓ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎన్టిఆర్ నగర్నందునర్సంపేటశాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాలనుసారంస్థానిక పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ముఖ్య అతిధిగా హాజరై కొనుగోలు కేంద్రాన్ని వారి చేతులమీదుగాప్రారంభించరు.ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి రామానంద్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సరైన కాంట పద్ధతి ద్వారా కొనుగోలు చెయ్యాలని తెలియజేసారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రన్ని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్, నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొలుగూరిమధుకర్,వ్యవసాయఅధికారులుఎడిఎదామోదర్ రెడ్డి,ఎఈ కృష్ణ కుమార్ఎఫ్ పి ఓ అధ్యక్షులు చిలువేరు కుమారస్వామి,డైరెక్టర్ చింతల సాంబరెడ్డి, బుర్ర మోహన్ రెడ్డి,చిలువేరే వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు చిలువేరే కొమ్మలు, కొమురయ్య, రేమిడి శ్రీనివాస్,లింగాలసూరయ్య,శంకర్,హనుమయ్య, గాంగడి రాజమ్మలరెడ్డి,ఈకసత్యరాయణ,కార్తీకదితరులుపాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లోనే గ్రామాల అభివృద్ధికి మహర్దశ..

## గ్రామాల అభివృద్ధికి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి..

### సిఆర్ఆర్ ఎస్సీ సబ్ ప్లాన్ , పంచాయతీరాజ్ నిధుల ద్వారా సుమారు రూ. 7.5 కోట్ల వ్యయంతో

**బిటి రోడ్డు, సీసీ రోడ్లు,డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు**



**తొవ్వ ,,హనంకొండ , నవంబర్ 17**

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లోనే గ్రామాల అభివృద్ధికి మహర్ధశ..గ్రామాల అభివృద్ధికి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషిచేస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు అన్నారు సోమవారం ఐనవోలు మండల పరిధిలోని ఐనవోలు, ఒంటిమామిడిపల్లి, పున్నెల్ గ్రామాల్లో సిఆర్ఆర్ ఎస్సీ సబ్ ప్లాన్ %డ% పంచాయతీరాజ్ నిధుల ద్వారా సుమారు రూ. 7.5 కోట్ల వ్యయంతో బీటీ రోడ్లు , అంతర్గత సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులకు ముఖ్య అతిథిలుగా గా వర్ధన్నపేట ఎమ్మెల్యేకే.ఆర్. నాగరాజు , టీజీ క్యాబ్ ఛైర్మన్ మార్నేనీ రవీందర్ రావు విచ్చేసి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ప్రతీ గ్రామీణ ప్రాంత అభివృద్ధే నిజమైన ప్రజా సేవ. రహదారులు, డ్రైనేజీలు వంటి ప్రాథమిక వసతులు మెరుగుపడితే ప్రజల జీవన ప్రమాణాలు మరింత ఎత్తుకు చేరతాయి. ఐనవోలు మండలంలోని ప్రతి గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడం మా ప్రభుత్వ ప్రాధాన్యత. ప్రజలు నమ్మి ఇచ్చిన ప్రతి రూపాయిని పారదర్శకంగా, సమయానికి, నాణ్యంగా అభివృద్ధి పనులపై ఖర్చు చేయడానికి నేను కట్టుబడి ఉన్నాను. ఈ పనులు పూర్తయ్యాక గ్రామాల రవాణా సౌకర్యాలు మెరుగుపడి, ప్రజలకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కలుగుతుంది" అన్నారు... కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాల నిజమైన అభివృద్ధి మహర్దశను చేరుకుంటుందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని,ముఖ్యంగా ఎస్సీ కాలనీలలో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు తెలిపారు.పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి జాతర సమీపిస్తున్న సందర్భంగా నేడు పలు శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి జాతరకు కావలసిన ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు..వర్ధన్నపేట నియోజకవర్గానికి 100 పడకల ఆస్పత్రి కోసం ఉప్పరపల్లి క్రాస్ రోడ్డు లో స్థల సేకరణ జరుగుతుంది దీనితో వర్ధన్నపేట, పర్వతగిరి, ఐనవోలు మండలాల ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్యం అందుతుందన్నారు...ఈ కార్యక్రమంలో ఐనవోలు ఆలయ కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, హన్మకొండ జేబిఎం ఛైర్మన్ జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పోలేపల్లి బుచ్చిరెడ్డి, కుస చిరంజీవి, రాయపురం సాంబయ్య, కట్కూరి స్వామి, బోలేపల్లి మధు, చందర్ రెడ్డి, యాకుబ్ పాషా గ్రామ పార్టీల అధ్యక్షులు బరిగేల భాస్కర్, గిరిక రాజిరెడ్డి, ఇల్లెందుల సారయ్య, తో పాటు మహిళా అధ్యక్షురాలు ఇల్లెందుల ఎలీషా, ఎస్సీ సెల్ అధ్యక్షుడు యాకర సాంబయ్య, కిసాన్ సెల్ అధ్యక్షుడు గ్యాదరి భాస్కర్ సీనియర్ నాయకులు మరియు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు....

# విద్యార్థులకు నీటి శుద్ధీకరణ యంత్రం బహూకరించిన శ్రీ సాయి బాలాజీ గ్రానైట్ యజమాన్యం








కేసముద్రం, నవంబర్17,తొవ్వ: కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో, యుపిఎస్ బడి పిల్లల కొరకు నీటి శుద్ధీకరణ యంత్రం బహూకరించారు శ్రీ సాయి బాలాజీ గ్రానైట్ యాజమాన్యం మిట్టపల్లి అనిల్ కుమార్,పిచ్చే కరణ్ రామస్వామి.ఈ కార్యక్రమంలో జెడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు వీరభద్రయ్య, ఆధ్వర్యంలో నీటి శుద్ధీ కరణ యంత్రాన్ని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేసముద్రం రెండవ ఎస్సై నరేష్, బహూకరించిన దాతలు శ్రీ సాయి బాలాజీ గ్రానైట్ యాజమాన్యం చేతుల మీదుగా నీటి శుద్ధీకరణ యంత్రం ప్రారంభించడం జరిగింది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మా బడి పిల్లల కొరకు మేము అడగగానే రక్షిత మంచినీటి శుద్ధీకరణ యంత్రాన్ని బహూకరించి మాకు,మా పిల్లలకు మంచినీటి సౌకర్యం కల్పించిన శ్రీ సాయి బాలాజీ గ్రానైట్ యాజమాన్య వారికి, ఇందుకు సహకరించిన గ్రామపెద్దలకు,మాజీ ప్రజాప్రతి నిధులకు, యువకులకు, విద్యావంతులకు,ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపగా ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,మాజీ ప్రజా ప్రతినిధులు,యువకులు,విద్యావంతులు,క్వారీ యాజమాన్యం, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని సహకరించిన వారికి అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు,

# మల్లన్న గుట్టపై పోటెత్తిన జనం

**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: నవంబర్ 17**



యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని నిదానపల్లి గ్రామంలో వెలసిన స్వయంభూ భ్రమరాంబ మల్లికార్జున ఆలయంలో కార్తిక మాసం సందర్భంగా భక్తుల రద్దీ తారాస్థాయికి చేరింది. కార్తిక మాసం చివరి సోమవారం పురస్కరించుకొని తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయ ప్రాంగణం వైపు పోటెత్తారు.ఆలయ పరిసరాల్లో భక్తజనం ఉత్సాహం ఉదయం నుంచే శివలింగాభిషేకాలు, ప్రత్యేక పూజలు, కార్తిక దీపాల రాణి కార్యక్రమాలు ఆలయంలో నిర్వహించడంతో భక్తుల సందడి ముమ్మరంగా మారింది. మహిళలు ఆలయాల ముందా కార్తిక దీపాలను వెలిగించి, శివుడికి నమస్కారార్చనలు చేశారు, పుణ్యస్నానాలు, ఉపవాసాలు, పారాయణలు, శివనామస్మరణలతో ఆ ప్రాంగణం మారుమోగిపోయింది. "ఓం నమః శివాయ" నినాదాలతో ఆలయ ప్రాంగణం ప్రతిధ్వనించింది

# కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి

**యాదాద్రి జిల్లా: భువనగిరి: తొవ్వ ప్రతినిధి :నవంబర్ 17**



భువనగిరి పట్టణంలోని హౌజింగ్ బోర్డ్ కాలనీ 10వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి ఇమ్రాన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల కోసం గల్లీలలో పైప్ లైన్ వేయడానికి తోవ్వడం జరిగింది. 10 రోజులు అవుతున్న నేటికి పనులు పూర్తి చేయలేదు. తవ్వి పైప్ లైన్ వేసినారు, మీకు ఇష్టముంటే పైప్ లైన్ కలుపుకోండి లేకుంటే లేదు అని చెప్పడంతో ఇంటి యజమానులు 3000 ఖర్చుపెట్టి పైప్ లైన్ డ్రైనేజీలో కలపడం జరిగింది, తవ్వినప్పుడు మున్సిపల్ నల్ల పైపులు కూడా డ్యామేజ్ అవ్వడంతో ప్రతి ఇంటికి 2000 ఖర్చుపెట్టి నల్ల కలెక్షన్లు సొంతంగానే తీసుకోవడం జరిగింది. తవ్విన మట్టి తీయకపోగా మ్యాన్ హోల్ పై కవర్ వేయకపోవడంతో విపరీతమైన దోమలు పెరిగిపోయినాయి, ఇంటి లోపలికి వెళ్లాలన్న వృద్ధులు చిన్నపిల్లలు ఇబ్బంది పడుతున్నారు గల్లీలో చెత్త బండి రావడం లేదు త్రాగడానికి నీళ్లు సప్లై చేసే మినరల్ వాటర్ ఆటో రావడం లేదు మరియు వాహనాలు ఇంటి నుండి దూరంగా పెట్టి రావడం తో వాహనాలు పోతాయని భయం కూడా ఉంది హౌసింగ్ బోర్డ్ లో నిత్యం దొంగతనాలు జరుగుతూనే ఉంటాయి, దీనివల్ల గల్లీ వాసులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పనులలో ఆలసత్యం వహించి కాలనీవాసులను ఇబ్బందులకు గురిచేసిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని ఇమ్రాన్ డిమాండ్ చేశారు, ఇట్టి విషయాన్ని మున్సిపల్ కమిషనర్ మరియు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని అని తెలిపారు.

## బడి పిల్లలకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు వినతి

**యాదాద్రి జిల్లా: భువనగిరి: తొవ్వ ప్రతినిధి :నవంబర్ 17**




భువనగిరి మండలం కేసారం, బాలంపల్లి గ్రామాల నుండి రాయగిరి ఉన్నత పాఠశాలకు వెళ్ళే బడి పిల్లలకు బస్సు సౌకర్యం కల్పించాలని సోమవారం ప్రజావాణి లో జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు కు విద్యార్థుల తల్లిదండ్రులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ కేసారం గ్రామము నుంచి రాయగిరి ఉన్నత పాఠశాలకు వెళ్ళేందుకు గతములో ఆర్టీసీ బస్సులు ఉదయం సాయంత్రం వేళల్లో నడిచేవని, ప్రస్తుతం బస్సులు రావడం లేదని వారు కలెక్టర్ కు తెలిపారు. సుమారు మూడు కిలోమీటర్ల దూరం విద్యార్థులు అడవిమార్గాన నడిచి వెళ్ళేటకు అవకాశం లేదని, ఆటో చార్జీలు చెల్లించలేక పోతున్నామని వారు కలెక్టర్ కు వివరించారు. పిల్లల రవాణా సౌకర్యం కొరకు ఆర్టీసీ బస్సు ను ఉదయం మరియు సాయంత్రం వేళల్లో నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కలెక్టర్ ను కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో విద్యార్థుల తల్లిదండ్రులు కాశపాక కవిత, ఎస్. మున్నీ , ఎస్ శారద, పి.యామిని, సి హెచ్ లలిత, సి హెచ్ అనిత, యాదయ్య , రవి, నర్సింహ, బాలస్వామి మహేష్, రాజు తదితరులు

## శ్రీ శ్రీ అంతర్జాతీయ కళావేదిక హనుమకొండ ప్రధాన కార్యదర్శిగా మంజుల నియామకం...



**తొవ్వ ,ప్రతినిధి ,నవంబర్ 17:** ప్రముఖ అంతర్జాతీయ సాహితీ, సాంస్కృతిక సంస్థ హనుమకొండ జిల్లా సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి గా డాక్టర్ సాగంటి మంజులను సంస్థ అంతర్జాతీయ అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్ నియమించారు. హనుమకొండకు చెందిన మంజుల విద్యా కళాశాల అధ్యాపకురాలిగా, చిత్రకారిణి గా, కవయిత్రి గా, రచయిత్రి గా, గాయనిగా, సామాజి వేత్తగా, సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్ గా ఎన్నో రంగాలలో చురుకుగా పాల్గొంటూ అందరి మన్ననలు పొందుతూన్న ఆమెకు ఈ పదవి బాధ్యతలు ఇవ్వడం సముచితమని ప్రతాప్ అన్నారు... ఆమె నియామకం పట్ల సంస్థ ప్రతినిధులకు మంజుల కృత్ఞతలు తెలిపారు

## ఆర్.ఎం.పి పి.ఎం.పి లపై దాడులు చేయడం సరికాదు.

### తక్షణమే ఆర్ఎంపి పిఎంపీలకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు అందజేయాలి.

### ఆర్ఎంపి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ తొర్రూరు మండల అధ్యక్షులు ధర్మారపు హన్మంతు.



**తొవ్వ , తొర్రూరు నవంబర్ 17** ఆర్.ఎం.పి, పిఎంపి ల ఫస్ట్ ఎయిడ్ సెంటర్ లపై దాడులు చేయించడం సరికాదని తక్షణమే ఆర్ఎంపి పిఎంపీలకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు అందజేయాలని ఆర్ఎంపి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ తొర్రూరు మండల అధ్యక్షులు ధర్మారపు హన్మంతు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం తొర్రూరు మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నిర్వహించిన ఆర్.ఎం.పి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ వైద్యులే గ్రామాలకు పట్టుకొమ్మలని.. గ్రామీణ వైద్యులు లేని గ్రామాలు ఆరోగ్యవంతమైన గ్రామాలు ఉండవని... ప్రధమ చికిత్సలకు కూడా కార్పొరేటు ఆసుపత్రులకు వెళ్లలేక ఫీజులు కట్టే పరిస్థితుల్లో ఉండని పేద ప్రజలు ఆర్ఎంపి పిఎంపీల సేవలతో ప్రజలు ఆరోగ్యంగా జీవిస్తున్నారని అలాంటి ఆర్ఎంపి పిఎంపీలను ప్రభుత్వం విస్మరించడం సరికాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆర్ఎంపీ, పీఎంపిలపై టిజిఎంసి, ఐఎంఏ దాడులను అరికట్టాలని, గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్యాన్ని అందిస్తున్న గ్రామీణ వైద్యుల ప్రథమ చికిత్స కేంద్రాలపై దాడులు ఆపివేసే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనియెడల గ్రామీణ వైద్యులందరూ ఏకతాటిపైకి వచ్చి నిరసన కార్యక్రమాలు ఆందోళన పోరాటాలు నిర్వహించడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ పాలకుర్తి నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగారపు భీమయ్య, నియోజకవర్గ ఉపాధ్యక్షులు గడ్డం రాజమౌళి, తొర్రూరు మండల కోశాధికారి గద్దల వెంకటేష్, తొర్రూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మనబోయిన యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టులతోనే ప్రజా సమస్యలు పరిష్కారం

### కమ్యూనిస్టు పార్టీ స్ఫూర్తితోనే ఉద్యమించాలి

### పీడిత ప్రజలకు అండగా ఎర్ర జెండా ఉంటుంది

### మహబూబాబాద్ సిపిఎం పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్



**తొవ్వ ,ప్రతినిధి , నవంబర్ 17:** కమ్యూనిస్టు పార్టీ స్ఫూర్తితోనే ఉద్యమించాలి పీడిత ప్రజలకు అండగా ఎర్ర జెండా ఉంటుంది సమ సమాజ మార్పు కోరుకునే వాళు కేవలం ఈ దేశంలో కమ్యూనిస్టులు మాత్రమేపనిచేస్తారని మహబూబాబాద్ సిపిఎం పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్ అన్నారు మహబూబాబాద్ పట్టణం లోని 16 వార్డ్ %హదీ+% నగర్ శాఖ సమావేశం పాటి సారయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిధిగా సిపిఎం పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలను వీడనాడకుంటే రానున్న రోజులలో పెద్ద ఎత్తున పోరాటాలు చేపడతామని అన్నారు, పాలక పార్టీలు ఎన్నికల వరకే ప్రజలను వాడుకొని తర్వాత ప్రజా సమస్యలను గాలికి వదిలేస్తున్నారని అన్నారు, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ నిరంతరం పోరాడుతుందన్నారు, బిజెపి దేశ సంపదను ఆధాని అంబానీలకు కట్టబెడుతూ సమాజంలో ఆర్థిక సమాన తలను మరింత పెంచుతుందన్నారు, మత విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజా సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లిస్తుందన్నారు, మతపరమైన చీలిక తెచ్చి రాజకీయ లబ్ధి పొందుతుందని దీనికి వ్యతిరేకంగా పోరాడుతామన్నారు, భారతదేశంలో మతోన్మాద పాలకులు ప్రజల మధ్య చిచ్చు పెడుతూ అనేక హామీలతో అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేస్తున్నారు సమాజంలో అంతరాలు ఉన్నంతవరకు ఎర్రజెండా పోరాడుతూనే ఉంటుందన్నారు, కొంతమంది మీకు అడగ వచ్చు కమ్యూనిస్టు పార్టీ ఏమిచ్చిందని అపుడు మీరు చెప్పాలి కమ్యూనిస్టు పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించడం ఎదిరించడం, పోరాటం పరిష్కారం సాధించడం నేర్పింది కమ్యూనిస్టు పార్టీ ఎవరికి కష్టమొచ్చినా అన్యాయం జరిగినా వారి పక్షాన నిలబడి సిపిఎం పోరాడుతుందన్నారు,బిజెపి పాలకులు ప్రశ్నించే గొంతుకులను నొక్కుతూ రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు, సిపిఎం పార్టీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల పరిరక్షణ కోసం ఎల్లప్పుడూ పోరాడుతుందని అన్నారు,సిపిఎం పార్టీ కి త్యాగ చరిత్ర ఉందని ప్రజల స్వేచ్ఛ కోసం పోరాడుతూనే ఉంటుందని తెలిపారు, మతోన్మాదానికి చెక్ పెట్టడానికి పిడికిలి బిగించాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో శాఖ కార్యదర్శి బానోత్ లింగా, మకరంజాన్ పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు




## రోటరీక్లబ్ ఆధ్వర్యంలో కృత్రిమకాళ్ళు అమర్చే మెగాక్యాంప్

### ఈనెల 30న అర్హులైన వికలాంగుల ఎంపిక.




**తొవ్వ ,మహబూబాబాద్ , నవంబరు 17:** మహబూబాబాద్ రోటరీక్లబ్ ఆధ్వర్యంలో కృత్రిమ కాళ్ళు అమర్చే మెగాక్యాంపు నిర్వహించబడుతోందని .రోటరీ క్లబ్ అధ్యక్షులు వేమిశెట్టి కిషోర్ కుమార్, ట్రెజరర్ శంతన్ రామరాజు, సంస్థ వ్యవస్థాపకులు మాలె నాగేశ్వరరావు, వద్దుల సురేందర్ రెడ్డిలుఅన్నారు సోమవారం స్థానిక వికాస్ కాలేజ్ మాట్లాడుతూ ఈనెల 30వ తేదీ ఆదివారం నాడు స్థానిక వికాస్ కాలేజీలో కృత్రిమ కాళ్ళ పంపిణీ ముందస్తు కార్యక్రమం నిర్వహిస్తామని అన్నాడు. ప్రమాదవశాత్తు కాళ్ళు కోల్పోయిన వాళ్ళు 70సంవత్సరాల లోపు వయస్సు ఉన్నవారు అర్హులన్నారు. 30వ. తేదీన అర్హులైన వికలాంగులకు నిపుణులచే కాలి కొలతలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం పదిరోజుల వ్యవధిలో కృత్రిమ కాలు అమర్చే క్యాంపు నిర్వహిస్తామని తెలిపారు. ప్రమాదం జరిగి కాలు కొల్పోయిన తర్వాత కనీసం ఆరునెలల సమయం ఉండాలన్నారు.అమెరికా లోని ఏకం ఫౌండేషన్ సహకారంతో ఖమ్మం రోటరీక్లబ్ ద్వారా మహబూబాబాద్ రోటరీక్లబ్ ఈబృహత్తర మానవీయ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని అన్నాడు. రిజిస్ట్రేషన్ల కొరకు 9948427018, 8555033566, 9440042052 నంబర్లను సంప్రదించాలని కోరారు. ఫోన్ నంబర్, ఆధార్ కార్డ్, ఒక ఫొటో జతచేసి పై నంబర్లకు వాట్సాప్ చేయాలన్నారు. రిజిస్ట్రేషన్ చేయించుకున్న వాళ్ళు క్యాంపు జరిగే రోజున ఉదయం 9గంటల వరకు స్థానిక వికాస్ కాలేజీ వద్దకు రావాలని సూచించారు స్థానిక వికాస్ కాలేజీ మహబూబాబాద్ రోటరీక్లబ్ సేవలు గత పదిహేనేళ్లుగా నిరాటంకంగా జరుగుతున్నాయని అన్నారు. మహబూబాబాద్ ప్రాంతంలో ఎన్నో సేవాకార్యక్రమాలు నిర్వహించిన ఘనత రోటరీక్లబ్ దని అన్నారు.ఇంకా ఈకార్యక్రమంలో సీనియర్ రొటేరియన్ సభ్యులు బిక్కి వెంకటేశ్వర్లు, బోనగిరి గిరిధర్ గుప్త, వల్లాల రమేష్, ముల్లంగి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మహబూబాబాద్ జిల్లాలో మాజీ మంత్రి హరీష్ రావు పర్యటన



తొవ్వ ,ప్రతినిది ,నవంబర్ 17: నేడు మహబూబాబాద్ జిల్లాకు మాజీ మంత్రి హరీష్ రావు..రానున్నారు ఉదయం 11.00 గంటలకు మాజీ మంత్రి కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ను సందర్శిస్తారు..అనంతరం మహబూబాబాద్ జిల్లా కురవి మండలం రాజోలు గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ కారుడు తోట రవి కుటుంబ సభ్యులను పరామర్శిస్తారు.

## ఇల్లందు తహశీల్దార్ కార్యాలయంలో ఏసీబీ తనిఖీలు,...

### మంచి పని చేసారంటూ ప్రజల ప్రశంసలు



**తొవ్వ ,ప్రతినిధి , నవంబర్ 17:** ఆ తహశీల్దార్ కార్యాలయంలో పనికి ఓ రేటు కుల,నివాస ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలన్న డబ్బు ముట్టనిదే పని జరుగదు దీనితో ప్రజలు విసిగి పోతున్నారు ఎవరికీ చెప్పాలో తెలియక చెబితే తమ పని



ఎక్కడ ఆగుతుందో అని కన్నీరు కారుస్తూ లంచాలు ఇచ్చుకునే స్థాయిలో వున్నారు ఈ సందర్భంలో కార్యాలయ పరిస్థితులపై ఏసీబీ కి పిర్యాదులు వెళ్లాయి ఇల్లందు తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ఏసీబీ తనిఖీలు,చేశారు డీలర్ల వద్ద నుంచి రూ.30వేల లంచం తీసుకుంటూ ఇల్లందు సివిల్ సప్లై డిప్యూటీ ఎమ్మార్వో పాషా, సహాయకుడు విజయ్, డీలర్ల సంఘం అధ్యక్షుడు శబరిష్..పట్టుబడ్డారు నిందితులపై కేసు నమోదు చేసినట్టు ఏసీబీ అధికారులు తెలిపారు

## మత రాజకీయాలతో పార్టీని కాపాడలేం

### జూబ్లీ హిల్స్ ఎన్నికలో ఓడిపోగానే భాజపా పని అయిపోతుందా ?

### తెలంగాణలో గెలవాలంటే మార్పు చెందాలి

### మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్



**తొవ్వ ,ప్రతినిధి , నవంబర్ 17:** మత రాజకీయాలతో పార్టీని కాపాడలేమని , జూబ్లీ హిల్స్ ఎన్నికలో ఓడిపోగానే భాజపా పని అయిపోతుందా ?అని

తెలంగాణలో అధికారం లోకి రావాలంటే మేము గెలవాలంటే మార్పు చెందాలని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు .

సోమవారం హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో మతం కులం రాజకీయాలతో గెలవలేమని అన్నారు. ఇది తన వ్యక్తిగత అభిప్రాయమని చెప్పారు. కులం, మతం ప్రాతిపదికగా ఎక్కడా రాజకీయాలు నిలబడవు అని జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపెట్టారని, గతంలో కేసీఆర్ చేసిన పనినే ఇప్పుడురేవంత్ చేశారని ఆరోపించారు. ఇద్దరికీ తేడా ఏం లేదన్నారు. కాంగ్రెస్ గతంలో ఎక్కడ ఉప ఎన్నిక జరిగినా డిపాజిట్ కోల్పోయిందని, ఈ విషయాన్ని ఆ పార్టీ నేతలు మర్చిపోవద్దని సూచించారు. ఒక్క బై ఎలక్షన్ ఓడిపోగానే బీజేపీ పని అయిపోతుందా..?రాజకీయ పరిజ్ఞానం ఉన్న వారు ఎవరూ అలా మాట్లాడరని అన్నారు. కేసీఆర్ అహంకారం అణచడానికే ఆనాడు ఉప ఎన్నికలో దుబ్బాకలో బీజేపీని గెలిపించారని అన్నారు. అన్యాయానికి న్యాయానికి, ఆత్మగౌరవా నికి అహంకారానికి, ధర్మానికి అధర్మానికి జరిగిన హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో ధర్మం గెలిచిందని, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరూ ఆ ఎన్నిక కోసం ఎదురుచూశారన్నారు. కేసీఆర్ స్వయంగా వచ్చి దళితబంధు పథకం ప్రకటించినా అధికార పార్టీ గెలవలేదని గుర్తు చేశారు ,.